ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 264

ఆదివారం 30 మార్చి 2025 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD






# ఆరు రుచుల అమృతం

## విశ్వావసుకు స్వాగతం... సుస్వాగతం!!

(గొట్టిపర్తి భాస్కర్) : చైత్రమాసంలో శరీరం నవచైతన్యాన్ని సంతరించుకుంటుంది. ఉగాది పర్వదినాన చేసే ఉగాది పచ్చడి సమతుల్య ఆహారానికి ప్రతీకగా ఆయుర్వేదం అభివర్ణిస్తోంది. ఉగాది పచ్చడిలో ఇమిడి ఉన్న ఆరోగ్యాంశాలు.. ఉగాది అనగానే గుర్తుకువచ్చేది ఉగాది పచ్చడి. జీవితంలోని ఆనంద, విషాదాలకు చిహ్నంగా పేర్కొనే ఉగాది పచ్చడికి వైద్యపరంగా కూడా ఎంతో ప్రాముఖ్యత ఉంది. దీనిలోని షడ్రుచులన్నీ ఆరోగ్యదాయినులని ఆయుర్వేదం చెబుతున్నది. వేపపూవు, బెల్లం, చింతపండు, నెయ్యి, మిరియాలు, లవణ రుచులతో కూడిన ఉగాది పచ్చడి సమతులాహారానికి ప్రత్యామ్నాయంగా చెప్పుకోవచ్చు.



03

# ఖర్చుకు వెనుకాడొద్దు

## ప్రజాప్రయోజనాలే ముఖ్యం



- హైదరాబాద్ అవసరాలకు అనుగుణంగా లింక్‌రోడ్లు నిర్మించాలి
- ట్రాఫిక్ రద్దీ తగ్గించేలా నిర్మాణాలు
- భూసేకరణకు వెనుకాడకుండా రోడ్లు
- అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ నగరంలో ప్రజా అవసరాలకు అనుగుణంగా లింక్ రోడ్లు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ రోడ్డు డెవల ప్‌మెంట్ కార్పొరేషన్ చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై సీఎం సమీక్ష నిర్వహించారు. హెచ్‌ఎండీఏ పరిధిలోని 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ఆయన పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల అనుసంధానం, ఆటంకాలు లేని రాకపోకలకు వీలుగా రహదారులు నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు.

మిగతా 2 లో

# కొడంగల్ ప్రజలు ఇచ్చిన శక్తితోనే పాలన

- వారి సమస్యలు తీర్చేందుకు సిద్ధమే
- ఇఫ్తార్ విందులో సిఎం రేవంత్



03



02

# మయన్మార్‌లో వరుస భూకంపాలు

భూ ప్రకంపనలతో వణికిపోతున్న జనాలు

- ఇప్పటికే వేయి దాటిన మృతుల సంఖ్య
- ముమ్మరంగా సహాయక చర్యలు
- భారత్ సాయం అందచేత.. ఆపరేషన్ బ్రహ్మగా నామకరణం

# ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతులు వద్దు

ప్రధాని మోడీకి రాహుల్ లేఖ



04



## రెండురోజుల్లో రైతు భరోసా జమ

- ఖమ్మంలో వ్యవసాయ మంత్రి తుమ్మల వెల్లడి

.. వివరాలు 2లో



## ఆ హీరోయిన్ కసికసిగా ఉంది

మల్లారెడ్డి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు మండిపడుతున్న పలువురు

02

# హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

సీఎం సుఖ్విందర్ సమక్షంలో ఎంవోయూ

నిరంతరంగా విద్యుత్ లభ్యతే కారణమన్న భట్టి



సిమ్లా, రోమింగ్ న్యూస్: తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాం డ్‌ను దృష్టిలో పెట్టుకొని అవసరమైన విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు హిమాచల్‌తో ఒప్పందాన్ని చేసుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకోగా ఇప్పుడు హిమాచల్‌తో ప్రబుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ- 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

మిగతా 2 లో




02

# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

- దేశంలో తెలంగాణలో మాత్రమే పంపిణీ
- సన్నబియ్యంతో అదనంగా 2800 కోట్ల భారం
- నేడు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం
- పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**సూర్యాపేట, రోమింగ్ న్యూస్:** సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచి పోయే కార్యక్రమమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారంభం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు

మిగతా 2 లో



02

## పదో పేపర్ల తరలింపులో పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం

జవాబు పత్రాలు డ్యామేజ్

ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
30 మార్చి
2025



# గుడిమల్కాపూర్‌లో కాల్పులు

**విచారణ చేపట్టిన పోలీసులు**



**హైదరాబాద్, మార్చి 29 :** నగరంలో మళ్లీ కాల్పుల ఘటన గుడిమల్కాపూర్‌లో చోటు చేసుకుంది. దీంతో ఆప్రాంతవాసులు భయాం దోళనకు లోనయ్యారు. ఆనం మీర్జా ఏర్పాటు చేసిన ఎక్స్‌పోలో వ్యాపారులు దుకాణాలు భారీగా ఏర్పాటు చేశారు. ఇద్దరు దుకాణాదా రుల మధ్య ఓ విషయంలో వాగ్వాదం జరిగిం ది. ఘర్షణ తారాస్థాయికి చేరడంతో ఒక షాప్ కీపర్ గాలిలో కాల్పులు జరిపాడు. ఈ ఘటన జరగడంతో ఎక్స్‌పో చూడటానికి వచ్చిన సందర్శకులు అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు. కాల్పులు జరగడంతో ఆ ప్రాంతంలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం తెలియడంతో వెంటనే సంఘటన జరిగిన స్థలానికి పోలీసులు వచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. గాలిలో కాల్పులు జరిపిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు రెండు రౌండ్లు కాల్పులు జరిపినట్లు పోలీసులు నిర్ధరించారు. కాల్పుల ముందు అసలు ఏం జరిగిందనే విషయంపై పోలీసులు ఆరా తీశారు. కాల్పుల సంఘటనకు సంబంధించి సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

## పదో పేపర్ల తరలింపులో
# పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం

**జవాబు పత్రాలు డ్యామేజ్.. ■ ఆందోళనలో విద్యార్థులు.. తల్లిదండ్రులు**

**ఖమ్మం, మార్చి 29:** ముఖ్యమైన పరీక్షల్లో అధికారులు ఎన్ని చర్యలు తీసుకుం టున్నా.. ఎక్కడో ఒకచోట కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో అధికారులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పదో తరగతి పరీక్షలకు సంబంధించిన సైన్స్ పేపర్ 1 ఆన్సర్ షీట్లను తరలించడంతో పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. కనీస జాగ్రత్తలు పాటించ కుండా టెన్త్ పరీక్షల ఆన్సర్ పేపర్లు తరలిస్తుం డటంతో అవి నలిగిపోయి డ్యామేజ్ అయ్యాయి. దీంతో పదో తరగతి విద్యా ర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా, భద్రంగా తీసుకెళ్లాల్సిన పదో తరగతి ఆన్సర్ పేపర్లను చిత్తు కాగితాల మాదరిగా మూటగట్టి తీసుకెళ్లడం పట్ల విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన ప్రశ్నాపత్రాలను ఎంతో జాగ్రత్తగా తీసుకెళ్లాల్సి ఉండగా.. ఈ విధంగా పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని మండిపడుతున్నారు. తాము రాసిన ఆన్సర్ షీట్లు ఎక్కడ చిరిగిపోయాయో అని.. వాల్యుయేషన్ చేసే సమయంలో సిబ్బంది వీటిని ఏవిధంగా పరిగణలోకి తీసుకుంటారో అని, మార్కులు ఏ విధంగా వేస్తారో అని భయపడుతున్న పరిస్థితి. కారేపల్లిలో పదో తరగతి పరీక్షలు జరిగిన తర్వాత సైన్స్ పేపర్ 1కు సంబంధించి ఆన్సర్ పేపర్లను పోస్టల్ సిబ్బంది జాగ్రత్తగా ప్యాక్ చేసి తరలించాల్సి ఉంది. అయితే ఆన్సర్ పేపర్లను సరైన విధంగా ప్యాక్ చేయకుండా పేపర్లను తరలించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పరీక్షలు రాసిన విద్యార్థులు కూడా భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎగ్జామ్ పేపర్లను పోలీసు భద్రతతో తీసుకెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఇచ్చి, విద్యార్థుల చేత పరీక్షలు రాయిస్తారో.. అదే విధంగా పరీక్ష రాసిన పేపర్లను కూడా అంతే జాగ్రత్తగా తీసుకెళ్లాల్సి ఉంటుంది. కానీ ఆన్సర్ పేపర్లను తరలించడంతో విద్యాశాఖ అధికారులు, పోస్టల్ సిబ్బంది మాత్రం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించారు. డ్యామేజ్ అయిన ఆన్సర్ పేపర్ల పరిస్థితి ఏంటి అని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.




# హీరోయిన్ కసికసిగా ఉంది..

**హైదరాబాద్, మార్చి 28 :** బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి ఓ సినిమా ఆడియో ఫంక్షన్‌కు వెళ్లిన హీరోయిన్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. హీరోయిన్ పేరు కసీ కపూర్ అంట.. ఆమె మాత్రం కసికసిగా ఉందంటూ నోరు పారేసుకున్నారు. మల్లారెడ్డి వ్యాఖ్యలతో ఈవెంట్‌కి వచ్చిన ప్రేక్షకులంతా పగలపడి మరీ నవ్వారు. ఆ సినిమా హీరో సైతం నవ్వేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర దుమారం రేపుతున్నాయి. మల్లారెడ్డి వ్యాఖ్యలపై మహిళా సంఘాలు మండిపడుతున్నాయి. ఆయన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు సోషల్ మీడియా వేదికగానూ పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. చట్టసభల్లో ఉండే వ్యక్తులు మహిళల గురించి ఇలా మాట్లాడడం ఏంటని పలువురు మండిపడుతున్నారు. మల్లారెడ్డి నోరు జారడం కొత్తేమీ కాదంటూ కామెంట్లు చేస్తున్నారు. సినిమా ఆడియో ఫంక్షన్‌కు వెళ్లిన ఎమ్మెల్యే మల్లారెడ్డిని నిర్వాహకులు స్టేజ్ పైకి ఆహ్వానించారు. స్టేజ్ పైకి వెళ్లిన ఆయన మైక్ తీసుకుని మాట్లాడడం ప్రారంభించారు. హీరోయిన్ ప్రస్తావన వచ్చినప్పుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. "హీరోయిన్ పేరు కసీ కపూర్ అంట.. కసికసిగా ఉంది. ఈ సినిమా హీరో మా స్టూడెంట్. మా స్టూడెంట్ హీరో కావడం సంతోషంగా ఉందన్నారు. అతను ఇక్కడే చదివాడు, ఇక్కడే హీరో అయ్యాడు, ఇక్కడే సినిమా ప్రమోషన్ కూడా జరుగుతుండటం చాలా సంతోషమని పేర్కొన్నారు. హీరో ఫాదర్ మా కాలేజీ ప్రిన్సిపల్ అన్నారు. ఇదిలా ఉండగా మల్లారెడ్డి కామెంట్‌పై పలువురు మండిపడుతున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్‌కుమార్ విచారణ

**హైదరాబాద్, మార్చి 28 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఐన్యూస్ ఎండీ శ్రవణ్‌కుమార్ మొన్నటి వరకు విదేశాల్లో ఉండి విచారణకు హాజరు కాలేదు. ఈక్రమంలో ఆయన ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవగా కోర్టు మంజూరు చేసింది. ఈక్రమంలో దేశానికి వచ్చిన ఆయనను పోలీసులు విచారించారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు. 2 గంటలుగా శ్రవణ్ రావును విచారించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుతో శ్రవణ్ రావుకు ఉన్న సంబంధాలపై ఆరా తీసింది. ఎన్నికల సమయంలో కొందరు కీలక రాజకీయ నేతల ఫోన్లు ట్యాప్ చేయాలనే ఆదేశాలు ఎవరి ద్వారా వచ్చేవి అని శ్రవణ్‌ను పోలీసులు ప్రశ్నించినట్టుగా తెలిసింది. దుబ్బాక, మునుగోడు ఉప ఎన్నికల్లో భారీ మొత్తంలో నగదు స్వాధీనం వెనుక అప్పటి టాస్క్‌ఫోర్స్‌ను మీరు అప్రమత్తం చేశారా.. విదేశాల నుంచి ఫోన్ ట్యాపింగ్ చేసేందుకు సాంకేతిక పరికరాలు కొనుగోలు చేశారా.. ఆ ఆదేశాలు మీకు ఇచ్చింది ఎవరు.. అని ప్రశ్నలు అని ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్‌లో ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు టీమ్స్ ఏర్పాటు వెనుక మీ పాత్ర ఏంటి.. ప్రభుత్వంతో ప్రత్యక్ష ప్రమేయం లేని మీరు అసలు ఫోన్ ట్యాపింగ్‌లో ఎందుకు ఇన్వాల్వ్ అయ్యారు.. అంటూ పలు భిన్న కోణాల్లో శ్రవణ్ రావును సిట్ బృందం విచారణ చేపట్టింది.

# మయన్మార్‌లో వరుస భూకంపాలు




**న్యూఢిల్లీ, మార్చి 29 :** మయన్మార్, థాయ్‌లాండ్‌లో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగలల్చింది. మయన్మార్‌లో మరోమారు శనివారం భూకంపం సంభవించడంతో ప్రజలు వణికిపోయారు. ఇప్పటి వరకు భూకంపంతో 1600మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. నిమిషాల వ్యవధిలోనే చోటు చేసుకున్న భూ ప్రకంపనలతో మయన్మార్, థాయ్ దేశాలు వణికిపోయాయి. రోడ్లు, వంతెనలు, ఎయిర్‌పోర్టులు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ విపత్తులో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్ ఈ విపత్తుకు తీవ్రంగా ప్రభావితమైంది. మృతుల సంఖ్య కూడా అక్కడ భారీగానే ఉంది. తాజా సమాచారం ప్రకారం రెండు దేశాల్లో భూకంపం కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 1,000 దాటింది. మయన్మార్‌లో కనీసం 1002 మంది మరణించినట్లు మయన్మార్ మిలిటరీ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు. మరో, 2376 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. శిథిలాల కింద వందల మంది చిక్కుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మర సహాయ చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. శిథిలాల తొలగింపు తరవాత మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. బ్యాంకాక్ లో 10 మంది మరణించగా.. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. అయితే రెండు దేశాల్లో మరణాల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉన్నదని అమెరికా ఏజెన్సీ అంచనావేసింది. భూకంపం కారణంగా కూలిన 30 అంతస్థుల భవంతి కింద మరో 43 మంది చిక్కుకుపోయారు. వీరిని వెలికి తీసేందుకు సహాయకచర్యలు జరుగుతున్నాయి. అయితే మయన్మార్‌లో భూకంపం సంభవించిన వెంటనే ప్రధాన నరేంద్ర మోదీ ఆ దేశాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే భారత్ నుంచి ఆ దేశానికి సహాయపు సామాగ్రిని విమానంలో పంపించారు. భూవిలయంతో వణికిపోయిన మయన్మార్‌ను తాజాగా మరిన్ని ప్రకంపనలు కలవరపెడుతున్నాయి. శుక్రవారం అత్యంత తీవ్రతతో పలుసార్లు కంపించగా.. శనివారం కూడా ప్రకంపనలు వస్తున్నాయి. ఉదయం 11.53 సమయంలో 4.3తీవ్రతతో భూమి కంపించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత 3.8 తీవ్రతతో ఒకసారి, తాజాగా 2.50 గంటల సమయంలో 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్లు- భారత్‌లోని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. భూకంప బాధిత దేశాన్ని ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం తమవంతు సాయాన్ని పంపిస్తున్న సమయంలో తాజా ప్రకంపనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. మయన్మార్‌లోని ఓ ప్రాంతంలో భూకంపం తర్వాత భూమిలో నుంచి నీళ్లు ఉబికి వస్తుండటం విస్మయానికి గురిచేసింది. ఒక్కోసారి వందల అడుగులు బోరు వేసినా దొరకని నీళ్లు భూకంపం దెబ్బకు పొంగుకుంటూ వస్తున్నాయని ఈ వీడియో చూసిన వాళ్లంతా నోరెళ్లబెట్టారు. అయితే.. భూకంపం వల్ల వాటర్ లైన్స్ పగిలిపోయి ఇలా అయి ఉండొచ్చని.. అంతేతప్ప ఇవి భూమి లోపల నుంచి వస్తున్న నీళ్లు కావని ఎక్కువ మంది నెటిజన్లు అభిప్రాయపడ్డారు. భూ ఫలకాల్లో మార్పులు సంభవించినప్పుడల్లా భూకంపాలు సంభవిస్తుంటాయి. నేపాల్, టిబెట్, భూటాన్, చైనాలోని ఎత్తైన ప్రాంతాలపై దీని ప్రభావం ఉంటుంది. భవిష్యత్‌లోనూ భూకంప ప్రమాదాలు పొంచి ఉన్నాయని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. పలుచోట్ల ఎత్తైన ఆలయాలు, గోపురాలు కుప్పకూలాయి. మండాలెలో ఇర్రవడ్డీ నదిపై ఉన్న అతి పురాతన అవా బ్రిడ్జి కూలిపోయింది. ప్రకృతి విలయంతో వణికిన మయన్మార్, థాయ్‌లాండ్‌లను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే భారత్.. 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 40 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు-, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని కూడా పంపించింది. అటు-అమెరికా, ఇండోనేషియా, చైనాలు కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి.



# ఖర్చుకు వెనుకాడొద్దు

**హైదరాబాద్,మార్చి 29 :** హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ల విస్తరణకు అవసరమైన చోట బూసేకరణ చేపట్టాలని, ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దని అన్నారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజధాని నగరంతో పాటు హెచ్‌ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు

## రెండురోజుల్లో రైతు భరోసా జమ

**ఖమ్మం, మార్చి 29:** మరో రెండు రోజుల్లో రైతు భరోసా నిధులు 90 శాతం మంది రైతుల ఖాతాల్లో జమ అవుతాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. శనివారం మంత్రి ఖమ్మంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల వ్యవసాయ భూములు పరిశీలించడం జరుగుతుందని, అవి మినహా మిగతా వ్యవసాయ భూములకు రైతుబంధు నిధులు మరో రెండు రోజుల్లో జమ అవుతాయని చెప్పారు. ఉగాది రోజున ఖమ్మం జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు- మంత్రి చెప్పారు. కొత్తగూడెం పట్టణంలో ఎయిర్ పోర్టు నిర్మించాలని కేంద్రమంత్రిని కలిసి కోరటం జరిగిందని, ఈ ప్రాంతంలో ఎయిర్ పోర్టు ఏర్పాటు- చేస్తే దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం దివ్య క్షేత్రం మరింత ప్రాచుర్యం పెరుగుతుందన్నారు. ఖమ్మం, వరంగల్, హైదరాబాద్, ఆదిలాబాద్ మీదుగా జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు. యాదాద్రి భద్రాద్రి జాతీయ రహదారి వల్ల గోదావరి పరివాహక ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు.

# హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

**సీఎం సుఖ్వీందర్ సమక్షంలో ఎంవోయూ**

**నిరంతరంగా విద్యుత్ లభ్యతే కారణమన్న భట్టి**



**సిమ్లా, మార్చి 29 :** తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని అవసరమైన విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు హిమాచల్‌తో ఒప్పందాన్ని చేసుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకోగా ఇప్పుడు హిమాచల్‌తో ప్రబుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ- 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ఆర్థికంగా మేలైనది, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం గొప్ప ముందడుగన్నారు. శనివారం ఆయన హిమాచల్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖుతో సమావేశమైన భట్టి.. విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు. థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు జల విద్యుత్ వ్యయం తక్కువగా ఉంటుందని భట్టి అన్నారు. అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతూ ఉండగా.. హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తోందన్నారు. ఎక్కువ జీవనదులు ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతర హైడల్ పవర్ ఉత్పత్తికి అనువుగా ఉంటుందని అన్నారు. ఇక్కడ విద్యుత్ సరఫరా అధికంగా ఉండడమే ఒప్పందానికి కారణమన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్‌కో నామినేషన్ విధానంలో చేపడుతుందని భట్టి తెలిపారు. తెలంగాణలో నిరంతర విద్యుత్‌కు అంతరాయం లేకుండా అసవరమైన మేరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రజలపై భారం పడకుండా కూడా జాగ్రత్తలు తీసుకున్నామని డిప్యూటి సిఎం భట్టి అన్నారు.

# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్లరేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉగాది రోజున ఆదివారం హుజూర్‌నగర్ వేదికగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అర్హులందరికీ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 30 లక్షల మందిని రేషన్‌కు అర్హులుగా గుర్తించబోతున్నట్లు వెల్లడించారు. పేదలకు త్వరలో ఉప్పు, పప్పు, చింతపండు వంటి సరకుల్ని కూడా రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని చెప్పారు. దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంపై రూ.2,800 కోట్ల అదనపు భారం పడనుంది. ఆ భారాన్ని భరించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలవబోతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించబోతున్నామని చెప్పారు. ప్రతి లబ్ధిదారుకు 6 కిలోల బియ్యం ఇస్తాం. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని కూడా తెలిపారు. అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరుంటే కార్డులేకపోయినా రేషన్ తీసుకోవచ్చున్నారు. నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఇంత మంచి సంక్షేమ పథకాన్ని చూడలేదన్నారు. రేషన్‌కార్డుపై ప్రధాని ఫొటో గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని అన్నారు. కొత్తగా జారీచేసే వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్‌కార్డుల సంఖ్య కోటికి, లబ్ధిదారులు 3.10 కోట్ల మంది అవుతారని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. సన్న బియ్యాన్ని రాష్ట్ర అవసరాలకే వాడతాం. ఎఫ్‌సీఐకి ఇవ్వం. దొడ్డు బియ్యం మాత్రమే ఇస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం

రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

ఆదివారం 30 మార్చి 2025






## ఫీజు నియంత్రణ.. పర్యవేక్షణ డ్రాఫ్ట్ బిల్లు 2025" పై బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ ఆందోళన

**మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి వివరణాత్మక వినతిని అందజేసిన ట్రస్మా బృందం**



**హైదరాబాద్, మార్చి 29,(రోమింగ్ న్యూస్):** ట్రస్మా ప్రతినిధి బృందం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి మరియు విద్యా కేబినెట్ ఉప కమిటీ సభ్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ను శనివారం కలిసింది. అధ్యక్షులు

ఎస్. మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ రావు, కోశాధికారి పి. రాఘవేంద్ర రెడ్డి, సలహాదారులు కొమురయ్య, నారాయణరెడ్డి ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. తెలంగాణ ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల ఫీజు నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ డ్రాఫ్ట్ బిల్లు, 2025" కు సంబంధించిన ఆందోళనలను ప్రతినిధి బృందం చర్చించి తెలియజేసింది. అధిక నియంత్రణ, అమలు సవాళ్ల గురించి వివరణాత్మక వినతి పత్రాన్ని అందజేసింది. డ్రాఫ్ట్ బిల్లును అమలు చేసే తదుపరి చర్యలు తీసుకునే ముందు కీలకమైన బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలతో వివరణాత్మక సంప్రదింపులను ఏర్పాటు చేయాలని అభ్యర్థించింది. దీనిపై స్పందించిన మంత్రి తప్పకుండా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తారని చెప్పారు.

## ఆలేరులో పంచాంగాలను చేసిన అంజయ్య స్వామి




ఆలేరు, రోమింగ్ న్యూస్: ప్రముఖ ఆధ్యాత్మిక డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి శనివారం ఆలేరు పట్టణంలో పలువురు ప్రముఖులకు పంచాంగాలను అందజేశారు. స్థానిక మెయిన్ రోడ్ వద్ద విశ్వావసు సంవత్సర ఉగాది నూతన పంచాంగం ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పసుపునూరి వీరేశం పట్టణ నాయకులు అయిత వెంకటేష్ సముద్రాల శ్రీనివాస్ సముద్రాల రవి అఖిలపక్షం కమిటీ నాయకులు బాంబే రవి గార్లకు పంచాంగం పంపిణీ చేశారు.

## వడ్డీ రాయితీ గడువు పొడిగించాలి

**వరుసగా రెండ్రోజులు పండగలతో ఇబ్బందులు**

**ఇప్పటికే వేయికోట్లకు పైగా పన్ను వసూళ్లు**




**హైదరాబాద్, మార్చి 29 :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఆస్తి పన్నుపై 'వన్ -టైమ్ సెటిల్‌మెంట్'కు మరో రెండు రోజులే గడువు ఉంది. ఇప్పటికే వేయికోట్ల మేర పన్నులు వసూలైనట్లు పురపాలక శాఖ తెలిపింది. ఆదివారం ఉగాది, సోమవారం రంజాన్ కారణంగా ప్రజలు పండగ బిజీలో ఉన్నారని, మరో వారం రోజుల పాటు పొడిగించాలని పలువురు కోరుతున్నారు. గడువును ఏప్రిల్ మొదటి వారం వరకు పొడిగించాలని పలుచోట్ల వినతులు అందిస్తున్నారు. తమకు కలిసిన నేతల ముందు వివరిస్తున్నారు. ఈ నెల 31 వరకు పన్ను బకాయిలు చెల్లిస్తే 90శాతం వడ్డీ రాయితీ ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. జీహెచ్ఎంసీ తరహాలో ఆస్తి పన్నుపై వడ్డీలో 90శాతం రాయితీ ఇవ్వాలని పురపాలక శాఖ నిర్ణయించింది. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవడంతో ఆస్తిపన్ను వసూళ్లు రూ.వెయ్యి కోట్లు దాటిందని రాష్ట్ర పురపాలక శాఖ తెలిపింది. రాష్ట్రంలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కలిపి ఇప్పటివరకు రూ.1010 కోట్ల మేర ఆస్తిపన్ను వసూలైనట్లు అధికారికంగా వెల్లడించింది. మార్చి 31 నాటికి ఆస్తిపన్ను బకాయిలపై 10 శాతం వడ్డీ చెల్లించిన వారికి ఓటీఎస్ వర్తిస్తుందని పురపాలకశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నేపథ్యంలో మార్చి 30, 31న సెలువులై నప్పటికీ ప్రజలు ఆస్తి పన్ను చెల్లించవచ్చని తెలిపింది. రెండు రోజుల్లో ఆస్తిపన్ను చెల్లించి వడ్డీపై 90శాతం రాయితీ సద్వినియోగం చేసుకోవాలని పురపాలక శాఖ సూచించింది. ఈ రెండు రోజులు చెల్లింపులను తీసుకుంటామని అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**యాదాద్రి జిల్లా ప్రముఖ న్యాయ వాది సామ రాజేందర్ రెడ్డి**

**ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు**

**హాజరైన పలువురు మైనారిటీ ప్రముఖులు**



భువనగిరి,మార్చ్ 29(రోమింగ్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మరియు పట్టణ ప్రముఖ న్యాయవాది,సామ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మైనారిటీ సోదరులకు భువనగిరి పట్టణంలోని క్లబ్ పక్కన తన కార్యాలయం వద్ద ఇఫ్తార్ విందును,ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కుల మతాలకు అతీతంగా ముస్లిం మైనార్టీలకు సోదర భావంతో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా పవిత్ర రంజాన్ మాసంలో,ఎంతో కఠోరంగా ఉపవాస దీక్షలు చేపడుతున్న




ముస్లిం సోదరులకు ముందుగా రంజాన్ శుభాకాంక్షలు ఈద్ ముబారక్ తెలిపారు.అలాగే భువనగిరి పట్టణ,ప్రజలపై అల్లా దీవెనలు ఉండాలని ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరారు.అలాగే ఎల్లప్పుడూ ముస్లిం,మైనార్టీలకు ఇతర వర్గాల వారికి న్యాయపరంగా అందుబాటులో ఉంటానని తెలిపారు.అలాగే ఆర్కిటిక్ ఓవర్ సీస్ ఎడ్యూ కేషనల్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ చామల బాను చందర్ రెడ్డి మాట్లాడుతూ,హిందూ ముస్లిం బేదాభిప్రాయం లేకుండ అందరు కలిసి మెలిసి ఉండాలని ఇఫ్తార్ పార్టీ లో విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో

ఎండీ యూనుస్,బి ఆర్ ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు మజహర్ బబ్లు,నాయకులు ఎండీ ఇఫ్తేఖార్,శియా అసోసియేషన్ అధ్యక్షులు రజా హుస్సేన్,మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్,ఉపాధ్యక్షులు ఎండీ ఇస్తియాక్ అహ్మద్,ఇస్మాయిల్ ఆసిఫ్,కరీం అద్నాన్ అంజాద్, ఆరిఫ్ సైదులు మైనారిటీ లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆరు రుచుల అమృతం

## విశ్వావసుకు స్వాగతం... సుస్వాగతం!!

**(గొట్టిపర్తి భాస్కర్) : చైత్రమాసంలో శరీరం నవచైతన్యాన్ని సంతరించుకుంటుంది. ఉగాది పర్వదినాన చేసే ఉగాది పచ్చడి సమతుల్య ఆహారానికి ప్రతీకగా ఆయుర్వేదం అభివర్ణిస్తోంది. ఉగాది పచ్చడిలో ఇమిడి ఉన్న ఆరోగ్యాంశాలు.. ఉగాది అనగానే గుర్తుకువచ్చేది ఉగాది పచ్చడి. జీవితంలోని ఆనంద, విషాదాలకు చిహ్నంగా పేర్కొనే ఉగాది పచ్చడికి వైద్యపరంగా కూడా ఎంతో ప్రాముఖ్యత ఉంది. దీనిలోని షడ్రుచులన్నీ ఆరోగ్యదాయినులని ఆయుర్వేదం చెబుతున్నది. వేపపూవు, బెల్లం, చింతపండు, నెయ్యి, మిరియాలు, లవణ రుచులతో కూడిన ఉగాది పచ్చడి సమతులాహారానికి ప్రత్యామ్నాయంగా చెప్పుకోవచ్చు.**




### షడ్రుచులంటే..?

మన నాలుక గ్రహించ గలిగే ఆరు రుచులను షడ్రుచులంటారు. అవి మధురం (తీపి), ఆమ్లం (పులుపు), లవణం (ఉప్పు), కటు (కారం), తిక్తం (చేదు), కషాయం (వగరు), ఆరోగ్యపరంగా ఒక్కొక్క రుచికి రకరకాల అనారోగ్యాలను హరించే గుణాలున్నాయి.

### తీపి

వాత, పిత్తహరిణిగా పని చేస్తుంది. తీపి, శరీరానికి అవసరమైన బలాన్ని అందించి, పోషిస్తుంది. తల్లిపాలను వృద్ధిపరుస్తుంది. దప్పిక, మూర్ఛలను తగ్గిస్తుంది. మంటల నుంచి శరీరానికి ఉపశమనం కలిగిస్తుంది. రక్తాన్ని శుద్ధి చేస్తుంది. ఇంతగా ఉపయోగపడే తీపి రుచి తినడానికి ప్రియంగా కూడా ఉంటుంది.



### పులుపు

వాతాన్ని పోగొట్టి ఆకలిని పెంచుతుంది. గుండెకు సైతం మేలుచేసే పులుపు పంచేంద్రియాలను పరిపుష్టం చేస్తుంది. శుక్రాన్ని తగ్గిస్తుంది. రుచి కోల్పోయిన నాలుకను ఉత్తేజితం చెందిస్తుంది.

### ఉప్పు

ఆహారానికి రుచినందించే ఉప్పు వాతహరిణిగా ఉపయోగపడుతుంది. మలబద్ధకాన్ని నివారించి ఆకలిని పెంపొదిస్తుంది. కఫాన్ని, కంటి ఎరుపుదనాన్ని తగ్గిస్తుంది. శుక్రనాశకంగా పనిచేస్తుంది.

### కారం

ద్రవరూప మలాన్ని గట్టిపడేలా చేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. పేగుల్లోని పురుగులను చంపి ఆకలిని పెంచుతుంది. రుచిని పుట్టిస్తుంది. దురదలను తగ్గిస్తుంది. కాని ఎక్కువగా తీసుకుంటే రస రక్తాది ధాతువులు దెబ్బతింటాయి.

### చేదు

కఫహరం, పిత్తహరం, క్రిమిహరం, జ్వరహరం. విషానికి విరుగుడుగా కూడా పనిచేస్తుంది. తల్లిపాలలోని దోషాలను తగ్గిస్తుంది. దప్పికను, దురదలను, మంటలను పోగొడుతుంది. చర్మవ్యాధుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

### వగరు

శ్లేష్మ, రక్త, పిత్తాల బాధలను తగ్గిస్తుంది. గాయాలను మాన్పుతుంది. అధిక స్రావాలను ఆపుతుంది. ఎక్కువగా తీసుకుంటే మాత్రం శుక్రకణాలను నష్టపరుస్తుంది.

### ఉగాది పచ్చడిలో

వేపపూవు ఈ పచ్చడిలోని ప్రధాన ద్రవ్యం. దీనికి అనుబంధంగా బెల్లం తదితర రుచులను కలుపుతారు. అవి అందించే ఆరోగ్యం ఏంటో చూద్దాం.

### బెల్లం (తీపి)

జిడ్డు లక్షణం కలిగిన బెల్లం వాతాన్ని తగ్గించి శరీరానికి బలాన్నిస్తుంది. వీర్యవృద్ధి కలిగిస్తుంది.

### కొత్త చింతపండు (పులుపు)

తేలికగా ఉండే చింతపండు కూడా వాతాన్ని తగ్గిస్తుంది. విరేచన కారకం. వాపును పక్వం చేస్తుంది.

### ఉప్పు

కఫహరం, విషహరం. మలమూత్రాలలో ఇబ్బందులను తొలగిస్తుంది.

### మిరియాలు (కారం)

కఫవాత హరం. ఆకలిని పెంచుతుంది. శుక్రకణ నాశిని.

### వేపపూవు (చేదు)

కఫ పిత్తాలను తగ్గిస్తుంది. ఆకలిని పెంచుతుంది. దగ్గు, వ్రణాలు, జ్వరానికి చాలా మంచిది. చర్మవ్యాధులను తగ్గిస్తుంది.

### పచ్చిమామిడి ముక్కలు (వగరు)

కషాయరసం కలిగినది. విరేచనాలను తగ్గిస్తుంది. బహుమూత్రత్వాన్ని నిరోధిస్తుంది. గుండెకు మేలు చేస్తుంది. ఆరోగ్యపరంగా ఇన్ని రకాలుగా ప్రయోజన కారి అయిన ఉగాది పచ్చడి మన సంప్రదాయం అందించిన ప్రకృతి ఔషధంగా చెప్పవచ్చు. ఈ పచ్చడిని ఇష్టంగా ఆరగించి, నూతన సంవత్సరంతో పాటు నూతనోత్తేజాన్ని, సంపూర్ణ ఆరోగ్యాన్ని ఆహ్వానిద్దాం.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక

ఆదివారం
30 మార్చి
2025





# ధర్మబద్ధమైన సమతుల్యతతో, యజ్ఞభావంతో దానం



## డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు

రిత్వా – RITVA (ధార్మిక దక్షణ ) – హిందువుల మరచిన కర్తవ్యమ్

రిత్వా ( అనగా ధర్మబద్ధమైన విరాళ వ్యవస్థ, ధార్మిక సమతుల్యతతో దానం చేయడం.)

హిందూ సంస్కారం ఒక ప్రధాన గుణం. భక్తికి ఎంత ప్రాధాన్యత్య ఉంటాదో, అంత కంటే ఎక్కువ ప్రాధాన్యత దాన గుణ ప్రాధాన్యత అనేక శ్లోకాలు చాటి చెప్పుతున్నవి. ఉదారణకు మహాభారతం (అనుశాసన పర్వ 58.23) – రణ): “నాస్తి సత్యసమో ధర్మో నాస్తి దానసమం తపః, అంటే దానం సత్యం తో సమానమైన ధర్మం అని బోధిస్తుంది. శ్రీమద్ భాగవతం (10.10.13) – దానం స్వధర్మేణ దమేన యజ్ఞైః దానం, స్వధర్మం, యజ్ఞం, మరియు జ్ఞాన సాధన, ఇలా అనేక విధాలుగా ఋత్వా ( ఋత్వా” అంటే “ధర్మబద్ధమైన సమతుల్యతతో, యజ్ఞభావంతో దానం చేయడం”) ఒక శ్రేష్ఠ కర్మాగా మనం భావించాలి. అందుకే “ ఋత్వా దత్తం సదా పుణ్యం, ధర్మసంరక్షణాయ చ” అంటే . రిత్వా” ద్వారా ఇచ్చిన దానం ఎల్లప్పుడూ పుణ్యాన్ని ఇస్తుంది.

ధైవం, ధర్మం, ధనం, దానం , ధర్మ రక్షణ – హిందూ జీవన తత్త్వం, వాటి మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఒక సారి విశ్లేషిద్దాం. ధైవం అనేది మనకు జీవనదారి చూపించే ఆధ్యాత్మిక శక్తి. ధర్మం ఆ శక్తిని నిలిపే పునాది. ధనం అనేది జీవనాధారం, కానీ అది ధర్మబద్ధంగా వినియోగించినప్పుడే అసలైన విలువను సంతరించుకుంటుంది. ఈ సంపద స్వార్థానికి కాదు, సమాజానికి ఉపయోగపడాలి.

ధనం పూజలు, దేవాలయ సంరక్షణ, వేద విద్య, అనాధల సేవ, గో సంరక్షణ, అన్నదానం వంటి ధార్మిక కార్యక్రమాలకు వెళ్ళినప్పుడే అది పరమార్థాన్ని సాధిస్తుంది. ధనం నిస్వార్థంగా ధర్మానికి అంకితం చేసినప్పుడే అది “దానం” గా మారుతుంది. దానం చేసే చేతులు ఎప్పుడూ దివ్య ఆశీర్వాదాలతో నిండి ఉంటాయి.

ధైవాన్ని ప్రేమించాలి, ధర్మాన్ని పాటించాలి, ధనాన్ని సంపాదించాలి, కానీ దానాన్ని ధర్మానికి ధర్మ రక్షణకు ఉపయోగించాలి. ఇక ధనం మూలం ఇధం జగత్తు అని ఎలా వేదాలు ఘోషిస్తాయో, అలానే ధనం మూలం ధర్మ రక్షణం ఎ ధర్మం మూలం లోక హితం ఎఎ” అంటే ధనం ధర్మానికి, ధర్మం సమాజానికి, సమాజం శ్రేయస్సుకు! ఇది అక్షర సత్యం.

ధర్మాన్ని రక్షించేందుకు, ప్రాచుర్యం కల్పించేందుకు, సమాజానికి ఉపయోగపడే ఆధ్యాత్మిక సేవలను కొనసాగించేందుకు ధనం అనివార్యం. ఆలయ సంరక్షణ, అర్చకుల జీవనోపాధి, వేద పాఠశాలలు, ధార్మిక గ్రంథాల ప్రచురణ, అన్నదానం, గోసంరక్షణ వంటి కార్యాలకు నిరంతరం నిధుల అవసరం ఉంటుంది. హిందూ ధర్మాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుంది. ఋత్వా ద్వారా వచ్చే ఆర్థిక సహాయం లేకుండా ఇవన్నీ స్థిరంగా కొనసాగడం కష్టం. ఈ విషయాన్నీ హిందూ ధర్మం , హిందూ సమాజం మరిచి పోయింది అనటానికి ఎలాంటి సందేశం లేదు.

### వివిధ మతాలలో ఋత్వ ( ధర్మ దక్షణ ), వారు అనుసరించే విధానాలు విశ్లేషిద్దాం.

### జకాత్: ఇస్లామిక్ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక

జకాత్ అనేది ఇస్లాంలో ఒక అవసర్యమైన ధార్మిక విధి, అందులో ప్రతి ముస్లింను తన సంపదలో 2.5% భాగాన్ని (ధనం, బంగారం, పెట్టుబడులు) ప్రతి ఏడాది దానం చేయాల్సిందే. ప్రపంచవ్యాప్తంగా ముస్లింల జనాభా సుమారు 200 కోట్లకు (2 బిలియన్లకు) పైగా ఉన్నందున, ఈ ఆర్థిక వ్యవస్థ ప్రతి సంవత్సరం $1 ట్రిలియన్ డాలర్లు (₹83 లక్షల కోట్ల రూపాయలు) ఉత్పత్తి చేస్తుంది. ఇది భారతదేశ GDP (₹%273 లక్షల కోట్లు)లో దాదాపు 1/3 భాగం, అంటే భారతదేశం మొత్తం ఉత్పత్తి చేసే సంపదలో మూడో వంతు జకాత్ ద్వారా ముస్లిం ప్రపంచంలో చలామణి అవుతోంది!

ఈ ధన సంపత్తి మదరసాలు, మసీదులు, ఇస్లామిక్ మిషనరీ ప్రాజెక్టులు, ఉచిత ఆసుపత్రులు, రుణ రహిత బ్యాంకింగ్ వ్యవస్థలు, మరియు ముస్లిం సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించబడుతుంది. సౌదీ అరేబియా, కతార్, టర్కీ, UAE వంటి దేశాలు దీనిని ఇస్లామిక్ ప్రభావాన్ని విస్తరించేందుకు, ఇతర దేశాలలో ముస్లిం సమాజాలను బలోపేతం చేయడానికి, మరియు రాజకీయ కదలికలను మద్దతు ఇవ్వడానికి వినియోగిస్తాయి.

జకాత్ కేవలం దానం కాదు, ఇది ఒక బలమైన వ్యూహాత్మక ఆర్థిక వ్యవస్థ – ఇది ముస్లింలను ఆర్థికంగా, సామాజికంగా, మరియు రాజకీయంగా బలంగా నిలిపి ఇస్లాం విస్తరణకు మద్దతుగా మారుతుంది.

### క్రైస్తవ ధార్మిక ఆర్థిక వ్యవస్థ: తైథ్ ద్వారా క్రైస్తవ విస్తరణ.

ప్రపంచవ్యాప్తంగా 2.4 బిలియన్ (240 కోట్ల) క్రైస్తవ జనాభా కలిగి ఉన్న క్రైస్తవ మతం, తైథ్ (Tithe) అనే 10% సంపాదన విరాళ వ్యవస్థ ద్వారా అత్యంత స్థిరమైన ధార్మిక ఆర్థిక వ్యవస్థను ఏర్పరచుకుంది. ఈ విధానంలో, ప్రతి క్రైస్తవుడు తన ఆదాయంలో 10% ని చర్చులకు లేదా మిషనరీ పనులకు విరాళంగా ఇవ్వడం తప్పనిసరి.

ఈ విధంగా, క్రైస్తవ మతం $700 బిలియన్ల డాలర్లు ( ₹58 లక్షల కోట్లు) ఉత్పత్తి చేస్తోంది, ఇది భారతదేశ GDP (₹%2,73,00,000 కోట్లు)లో దాదాపు 20% కు సమానం!

ఈ ధన సంపత్తి చర్చుల నిర్వహణ, మిషనరీ కార్యకలాపాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, రాజకీయ లాబీయింగ్, మరియు క్రైస్తవ మత ప్రచారానికి వినియోగించబడతాయి. ప్రత్యేకంగా, అఫ్రికా, ఆసియా (భారతదేశం సహా), మరియు లాటిన్ అమెరికాలో మత మార్పిడి కార్యక్రమాలకు ఈ నిధులను వినియోగించి, క్రైస్తవ మతాన్ని విస్తృతంగా వ్యాప్తి చేస్తున్నారు. కేవలం మతానికి మాత్రమే పరిమితం కాకుండా, ఈ ఆర్థిక వ్యవస్థ రాజకీయాల్లో, శిక్షణా సంస్థల్లో, అంతర్జాతీయ మానవతా సహాయ కార్యక్రమాల్లో ప్రభావం చూపిస్తూ, క్రైస్తవ మతాన్ని ప్రపంచవ్యాప్తంగా వ్యాపింపజేస్తోంది.



డాక్టర్ ' డాక్టర్ బూర నర్సయ్య గౌడ్
( ధార్మిక హిందూ పరిషత్)
మాజీ ఎంపీ భువనగిరి

త్జెదకా (Tzedakah) – యూదుల ఆర్థిక స్థిరత్వం, జీవన సమృద్ధికి మూలాధారం.

యూదుల సమాజం, ప్రపంచవ్యాప్తంగా కేవలం 1.5 కోట్ల (15 మిలియన్లు) జనాభా మాత్రమే కలిగి ఉన్నా, త్జెదకా అనే తప్పనిసరి ధర్మ దాన విధానం ద్వారా, అత్యంత శక్తివంతమైన, స్థిరమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించుకుంది. యూదు ధర్మంలో ప్రతి యూదుడు తన సంపాదనలో కనీసం 10% (Maμaser Kesafim) విరాళంగా ఇవ్వడం ఒక నైతిక బాధ్యత. ఈ నిధులు యూదు సంక్షేమం, మత సంస్థలు, విద్యా సంస్థలు, ఆరోగ్య సంరక్షణ, మరియు ఆర్థిక పురోగతికి వినియోగించబడతాయి.

ఈ విధంగా, ప్రతి సంవత్సరం యూదుల సమాజం త్జెదకా ద్వారా సుమారు ₹4 లక్షల కోట్ల రూపాయలు సమకూర్చుకుంటోంది. ఈ నిధులు యూదుల వ్యాపారాలకు, విద్యా వ్యవస్థలకు, ప్రార్థనా మందిరాలకు, ఆసుపత్రులకు, మరియు వడ్డీ లేని రుణ పథకాల ద్వారా తిరిగి సమాజంలోనే ప్రవహిస్తాయి, దీని వల్ల యూదులు ఆర్థికంగా మరియు రాజకీయంగా అత్యంత శక్తివంతంగా నిలుస్తున్నారు.

హోలోకాస్ట్ (Holocaust), ఇజ్రాయెల్ ఏర్పాటుకు ముందు వచ్చిన సంక్షోభాలు, మరియు ఎన్నో శతాబ్దాలుగా ఎదురైన దాడులను ఎదుర్కొనేందుకు త్జెదకా వ్యవస్థే వారి రక్షణ కవచమైంది. ప్రపంచ జనాభాలో 0.2% మాత్రమే ఉన్నా, త్జెదకా సహాయంతో యూదులు విశ్వవ్యాప్తంగా ఆర్థిక, విద్యా, రాజకీయ శక్తిగా ఎదిగారు.

హిందూ ఋత్వా( Ritva ధార్మిక దాన) వ్యవస్థ: విరాళాలు తక్కువ, అసంఘటిత విధానం

ప్రపంచవ్యాప్తంగా 1.2 బిలియన్ (120 కోట్ల) హిందువులు, ప్రతి సంవత్సరం దాదాపు ₹50,000 – ₹83,000 వరకు ధార్మిక సేవలకు మరియు దాన కార్యక్రమాలకు విరాళాలు

ప్రధానంగా ఆలయ విరాళాలు, హుండీ నిధులు, దేవాలయ పునర్నిర్మాణం, పూజా కార్య క్రమాలు, మరియు ఆలయ

నిర్వహణకు ఎక్కువగా వినియోగించబడుతుంది.

తిరుపతి, కాశీ, పాద్మనాభస్వామి, సోమనాథ్ వంటి ప్రధాన ఆలయాలు వేల కోట్ల రూపాయల విరాళాలు

పొందుతున్నా, ఈ నిధులు వేద విద్యా ప్రచారం, హిందూ విద్యా సంస్థలు, ధర్మ పరిరక్షణ, గో సంరక్షణ, మరియు

సామాజిక సేవా కార్య క్రమాలకు తగిన విధంగా వినియోగించబడడం లేదు.

ఒక సారి ఒక్కో మతంలో ధార్మిక కార్య క్రమాలకు ఆయా మత వ్యక్తులు ఇచ్చే ( ఏడాదికి ) ధర్మ దక్షిణ పరిశీలిస్తే

హిందువులు సగటున ఏడాదికి ₹416,, యూదులు ( జెవ్స్ ) ₹ 2,66,666, క్రిస్టియన్లు ₹ 24,166, ఇక ముస్లిమ్స్ ₹

41,500. ఇస్తున్నారు. స్పష్టం గా ఇతర మతస్థులలో ఉన్న ధార్మిక దక్షణ గుణం హిందువులలో లోపించింది అని

చెప్పటానికి ఇది నిదర్శనం.

నవ దోలు (హిందూ ధార్మిక దానంలో తొమ్మిది లోపాలు – రిత్వా తత్వం)

1 J జాతి, వర్ణ, పంథ భేదః – హిందూ సమాజం కులాలు, వర్ణాలు, మరియు మతపంథాలుగా

విభజించబడింది, దీనివల్ల ఒక్కటైన ధార్మిక విరాళ వ్యవస్థ రూపుదిద్దుకోలేదు.

2 అతిరిక్త కర్మకాండః – హిందూమతం ఆలయపు పూజలు, సంప్రదాయ కర్మకాండాలకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తుంది, కానీ ధార్మిక విద్యా మరియు సామాజిక సేవకు తక్కువ ప్రాధాన్యం ఉంది.

3 అర్థలోలుపతా – హిందువులు వ్యక్తిగత ధన సంపాదన, విలాసవంతమైన జీవనానికి ప్రాధాన్యం ఇస్తారు, కానీ ధర్మ పరిరక్షణ, సామాజిక సేవ కోసం విరాళాలు ఇవ్వడం తక్కువగా కనిపిస్తుం ది.

4 ప్రచార–ప్రసారాభావః – ఇతర మతాల మాదిరిగా, హిందువులకు పెద్ద స్థాయిలో మిషనరీలు, ఆసుపత్రులు, విద్యా సంస్థలు నిర్మించడంలో ఆసక్తి తక్కువగా ఉంది. 5 కేవల దేవాలయ–కేంద్రృతం– హిందువుల విరాళాలు ఎక్కువగా ఆలయ హుండీలు, పూజా కార్య క్రమాలకు వెళ్లిపోతాయి, కానీ ఆధ్యాత్మిక లేదా ధార్మిక విద్యకు తక్కువగా ఖర్చు చేయబడతాయి.

6 కేంద్ర–విహీనతా – ఇస్లాం (జకాత్) లేదా క్రైస్తవ మిషనరీలు (టైథింగ్) లాగా, హిందూ విరాళ వ్యవస్థ

అనుబంధంగా లేకపోవడం వల్ల విరాళాల ప్రభావం పరిమితమవుతోంది.

7 ధర్మ–సంహితాభావః –% హిందూ ధర్మంలో విరాళాలను క్రమబద్ధం గా ఇవ్వాలని స్పష్టం గా పేర్కొన్న నియమాలు

లేకపోవడం వల్ల విరాళాలు అసంఘటితంగా ఉంటున్నాయి.

8 స్వధర్మ–విముఖతా– ముస్లిం లు లేదా క్రైస్తవులు వారి మతానుయాయులకు విరాళాలు అందజేస్తారు, కానీ హిందువుల విరాళాలు హిందూ సంక్షేమాన్ని పరిరక్షిం చడంలో పెద్దగా వినియోగించబడడం లేదు.

9 నిజసంసాధనానాం వ్యర్థతా – హిందువుల సంపద ఇతర సమాజాలకు ప్రవహించేది తప్ప, హిందూ సంస్థలు, విద్యా రంగం, వ్యాపారాల్లో తిరిగి మళ్లిం చబడటం తక్కువగా ఉంది.

సప్త మార్గాః (హిందూ రిత్వా తత్వాన్ని అభివృద్ధి చేసే ఏడు మార్గాలు

1 సంఘటిత ధార్మిక విరాళ వ్యవస్థ – హిందువులు

ఒక శాతం ఆదాయాన్ని ధర్మ పరిరక్షణ కోసం కేటాయించే విధానం (హిందూ టైథింగ్ !డల్) ను ఏర్పాటు చేయాలి.

2 ఆలయ నిధుల పారదర్శక వినియోగం – ఆలయ విరాళాలను విద్యా ప్రచారం, సామాజిక పురోగతి, ధార్మిక విస్తరణకు ఎక్కువగా వినియోగించాలి.

3 ప్రపంచ స్థాయి హిందూ విద్యా సంస్థలు – క్రైస్తవ, ఇస్లామిక్ విద్యా వ్యవస్థల మాదిరిగా, హిందువులు పెద్ద స్థాయిలో తమ స్కూ”, విశ్వవిద్యాలయాలను నిర్మించాలి.

4 ఆంతర్జాతీయ హిందూ సంస్థల విస్తరణ – ISKCON, చిన్మయ మిషన్, BAPS స్వామినారాయణ సంస్థలు వంటి హిందూ సంస్థలను ప్రపంచవ్యాప్తం గా మరింత విస్తరించాలి.

5 ఆలయాలను ప్రచత్వ నియంత్రణ నుండి విముక్తం చేయడం – హిందూ ఆలయ నిధులు హిందూ ధర్మ ప్రయోజనాలకే వినియోగించాలిబీ ప్రచత్వ కాంట్రోల్ నుండి విముక్తం చేయాలి.

6 హిందూ రాజకీయ, ధార్మిక ఉద్యమాలకు మద్దతు – ధార్మిక పునరుజ్జీవనానికి, ఆలయ సంరక్షణకు, హిందూవిద్యకు విరాళాల ద్వారా మద్దతు ఇవ్వాలి.

7 “ఏక హిందూ – శ్రేష్ఠ హిందూ” భావన – హిందువుల మధ్య ఒకతనం, ఐక్యత పెంచి, హిందూ ధర్మ పరిరక్షణలో అందరూ భాగస్వాములవ్వాలి. ఆలయాలను కేవలం కర్మకాండ ప్రదేశాలుగా కాకుండా ఆధ్యాత్మిక విద్యా కేంద్రాలుగా కూడా అభివృద్ధి చేయాలి. దానం ధర్మస్య సహాయకమ్ ఎ

లోకాః సునో భవంతు ఎఎ అనే అంశాన్ని హిందువులు పాటించాలి. ఒకటి మాత్రమె స్పష్టం ఏ ధర్మమూలేదా మతము వ్యక్తి ప్రాధాన్యత కాకుండా, సంఘ ప్రాధాన్యత సంతరించు కొంటుందో, ఋత్వ ను పాటించి ధర్మ దక్షణ తమ & నందిక కార్య క్రమాలలో ఒకటి చేరారు, ఆ ధర్మము, ఆ మతము , ఆ దేశము బ్రహ్మాండంలో ఒక వేగు చుక్కలాగా వెలుగు తుంది.

# నకిలీ విత్తనాలతో జాగ్రత్త

### గుర్తింపు దుకాణాల నుంచే కొనాలి

### ధాన్యం సేకరణకు సజావుగా ఏర్పాట్లు

**నిజామాబాద్, మార్చి 29 :** విత్తనాల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, లైసెన్స్ కలిగిన ఫర్టిలైజర్ దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయడంతోపాటు విధిగా బిల్లు తీసుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు. రూ.5 లక్షల రైతు బీమా పథకంపై గ్రామాల్లో రైతులకు ఏఈఓలతో విస్తృతంగా అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ వానాకాలం సీజన్‌లో రైతులకు అందజేసేందుకు విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వరి, జీలుగు, పెసర, కందులు తదితర విత్తనాలను ఆయా మండలకేంద్రాల్లోని సహకార సంఘాలు, గ్రోమోర్ కేంద్రాల ద్వారా రైతులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రైవేటుగా కొనుగోలు చేసేందుకు గానూ హైబ్రీడ్‌కు చెందిన పత్తి విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇదిలావుంటే జిల్లాలోధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.రైతులు పండించిన ప్రతి ధాన్యంగింజ కొనడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రాల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్న మిల్లర్లు, ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో ధాన్యం కొనుగోలు వివరాలు పొందుపరిచేలా చర్యలు తీసుకున్నారు. ప్రతిరోజు ఎంత ధాన్యం వచ్చింది, ఎంత నిలువ చేసింది, రైతులకు ఏ రోజు బిల్లులు చెల్లించనున్నారనే సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితంగా రైతులు ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్మకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించడానికే మొగ్గుచూపారు. జిల్లాలో రైతులు పండించిన పంట దళారుల భారీన పడి నష్టపోకుండా చర్యలు తీసుకున్నారు. రైతులు పండించిన పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకున్నారు. ధాన్యానికి మంచి మద్దతు ధర ఇవ్వడంతోపాటు దళారుల బారిన పడకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేసింది. యాసంగి కోతలు మొదలు కాగానే జిల్లావ్యాప్తంగా సహకార శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ధాన్యం కొన్నాక రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తారు. ప్రభుత్వం రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చెల్లిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే రైతు ఖాతాల్లో డబ్బులను జమ చేస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతుల కోసం సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడమే కాకుండా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ధాన్యం కొనుగోలు చేసిన తరవాత రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు కొనుగోలు చేసిన వెంటనే రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని చెప్పారు.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
30 మార్చి
2025





# నాగర్‌కర్నూల్ ర్యాగింగ్ కలకలం

- అబద్దాలతో విద్యార్థులకు కౌన్సెలింగ్..విచారణ చేపట్టిన పోలీసులు
- వచ్చేనెల 2వతేదీన విద్యార్థుల తల్లితండ్రులతో సమావేశం




**నాగర్‌కర్నూల్, మార్చి 29:** ర్యాగింగ్‌పై ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కొన్నిచోట్ల ర్యాగింగ్‌లకు పాల్పడుతూనే ఉన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలోనే ఈ నెల 25న రాజస్థాన్‌కు చెందిన మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేశారు. అతని సెల్‌ఫోన్ తీసుకుని వీడియోలు సెండ్ చేసుకున్నారని అనంతరం తనపై దాడి చేశారని పోలీస్ స్టేషన్‌లో బాధిత విద్యార్థి ఫిర్యాదు చేశారు. ఈ ర్యాగింగ్ ఘటనపై కాలేజీ వైస్ ప్రిన్స్‌పాల్ సుగుణ స్పందించారు. ర్యాగింగ్ జరిగింది వాస్తవమేనని విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామన్నారు. వచ్చేనెల 2న వారితో సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు. ర్యాగింగ్ చేసిన విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించామని, మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ప్రిన్స్‌పాల్ సుగుణ తెలిపారు. తెలంగాణలోని నాగర్‌కర్నూలు జిల్లా, ప్రభుత్వ మెడికల్ కాలేజీలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. మూడు రోజుల క్రితం రాత్రి సమయంలో ఫస్టియర్ ఇయర్ విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. అతనిపై వికృత చేష్టలకు పాల్పడ్డారు. దీనిపై బాధిత విద్యార్థి కాలేజీ ప్రిన్స్‌పాల్, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మెడికల్ కాలేజీల్లో చాలా వరకు జరుగుతున్నాయి. అయితే బయటకు రావడంలేదు. ఈ కాలేజీలో మొదటి సంవత్సరం విద్యార్థి ధైర్యం చేసి ఫిర్యాదు చేశాడు. ఈ ఘటన గోప్యంగా ఉంచేందుకు యత్నించినప్పటికీ.. వెలుగులోకి వచ్చింది. పోలీసులు దీనిపై విచారణ చేస్తున్నారు. బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తనకు మెడికల్ కాలేజీ హాస్టల్‌కు తీసుకెళ్లి ర్యాగింగ్ చేశారని.. గోడ కుర్చీ వేయించడంతోపాటు.. లేని గ్యాస్ సిలిండర్‌ను ఉన్నట్లు ఫీలవుతూ మోయాలని అవహేళన చేసినట్లు తెలిపాడు. అయితే.. సీనియర్ల టాస్క్‌ను మధ్యలో ఆపేసినందుకు లెదర్ బెల్ట్‌తో దాడి చేశారని వెల్లడించాడు. ముఖంపై పిడిగుద్దులు గుద్దడంతో నోటి నుంచి రక్తం బయటకు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అంతేకాదు.. మొబైల్ ఫోన్ లాక్కొని పర్సనల్ ఫోటోలు, వీడియోలు షేర్ చేసుకొని తనను బ్లాక్ మెయిల్ చేశారని విద్యార్థి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొనడం సంచలనం సృష్టించింది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మెడికల్ కాలేజ్‌కు వెళ్లి ఆరా తీశారు.



# బీజేపీ చిత్తశుద్ధిని చాటుకోవాలి

## బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ చిత్తశుద్ధిని చాటుకోవాలి


## నాడు బీసీలకు బీఆర్ఎస్ పెద్దపీట.. పలు ఉన్నత స్థానాలు

## మోసం చేస్తే గుణపాఠం తప్పదు : కవిత

**హైదరాబాద్, మార్చి 29 :** బీసీల రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ పార్టీ చిత్తశుద్ధిని చాటుకోవాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కామారెడ్డిలో శనివారం బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. కాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి.. ఓసీల జనాభాను పెంచారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. గ్రామాల వారీగా కులాల వారీగా ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. ఎంబీసీ కులాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అన్నారు. ఇంత వరకు ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పాటు చేయలేదని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ తమ పోరాటం వల్ల విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ చట్టాలు చేసిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో బీసీలకు లక్షా 55 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. కులవృత్తులను బలోపేతం చేస్తుంటే కొంత మంది ఎగతాళి చేశారని అన్నారు. కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నామని చెప్పారు. బీసీ నాయకత్వం బలపడడానికి ఐదుగురిని రాజ్యసభకు, 8 మందికి ఎమ్మెల్సీ,58 మందికి కార్పొరేషన్ ఛైర్మన్ల పదవిని ఇచ్చామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని ఉద్ఘాటించారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ పదవి ఎప్పుడూ బీసీలకు దక్కలేదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. మొట్టమొదటి సారిగా రవీందర్ యాదవ్‌ను కేసీఆర్ వీసీగా నియమించారని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. అడ్వొకేట్ జనరల్‌గా బీసీ బిడ్డ అయిన ప్రసాద్‌ను నియమించిన ఘనత కేసీఆర్‌దని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చిందని.. దాంతో తెలంగాణలో రిజర్వేషన్లు 54 శాతం అమలవుతున్నాయని అన్నారు.

# కొడంగల్ ప్రజలు ఇచ్చిన శక్తితోనే పాలన

- వారి సమస్యలు తీర్చేందుకు సిద్ధమే
- ఇఫ్తార్ విందులో సిఎం రేవంత్



**కొడంగల్, మార్చి 29 :** తెలంగాణను పాలించే శక్తిని కొడంగల్ ప్రజలు తనకు ఇచ్చారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కొందరికి వాళ్ల కుర్చీ పోయిందన్న బాధ ఉండొచ్చు..వాళ్లను పట్టించుకోవద్దని అన్నారు. తానేం చేస్తానో... ఏం చేయనో... మీకంటే ఎక్కువగా ఎవరికీ తెలియదని చెప్పారు. శనివారం కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. పలు భివృద్ధి కార్యక్రమాల్లో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కొడంగల్‌లో ముస్లింల అభివృద్ధికి.. ఎమ్మెల్యే నిధుల నుంచి 25శాతం మంజూరు చేశామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొడంగల్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని... మీరు వెళ్లి ఎవరినో అడగాల్సిన పని లేదని అన్నారు. చిట్టీ రాసిస్తే చాలు తాను కొడంగల్‌కు వచ్చి అన్నీ సమస్యలు పరిష్కరిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు వెసులుబాటు

## 31న పనిచేయనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

**హైదరాబాద్, మార్చి 29 :** తెలంగాణలో మార్చి 31న రంజాన్ సెలవుగా ప్రకటించినప్పటికీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఎల్ఆర్ఎస్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించింది. మార్చి 31లోగా ఫీజు చెల్లించిన వారికి ఈ రాయితీ వర్తిస్తుందని వెల్లడించింది.ఈ మేరకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం ఎల్ఆర్ఎస్ అమల్లో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పించింది. ఎల్ఆర్ఎస్ ఫీజులోనూ 25శాతం రాయితీ ఇవ్వనుంది. ఈ నెల30, 31 ఉగాది, రంజాన్ సెలవు దినాలు కావడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేసేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపునకు 31న కూడా అవకాశం కల్పించాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు రావడంతో ప్రభుత్వం స్పందించింది. 31న బ్యాంకులు కూడా పనిచేయనున్న నేపథ్యంలో ఆ రోజు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని ప్రభుత్వం వెల్లడించింది. ఎల్ఆర్ఎస్ కోసం 25,67,107 మంది దరఖాస్తు చేసుకోగా.. మార్చి 28 వరకు 3,25,538 మంది ఫీజు చెల్లించినట్లు పురపాలక పేర్కొంది. ఈ క్రమంలోనే తాజాగా మరో 20,00,493 మందికి ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించాలని పురపాలక శాఖ లేఖలు రాసింది. దీంతో 31న రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని ప్రభుత్వం పేర్కొంది.

# అర్ధరాత్రి వరకు మెట్రో సర్వీసులు

**హైదరాబాద్, మార్చి 29:** మెట్రో రైలు ప్రయాణ వేళలు మారాయి. రాత్రి 11.45గంటల వరకు రైళ్లు నడపాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రయాణికులకు మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి శుభవార్త అందించారు. ఇప్పటివరకూ మెట్రో నడిచే సమయాన్ని పొడిగిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రస్తుతం ఆఖరి రైలు రాత్రి 11 గంటల వరకే అందుబాటులో ఉంటుందనే విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ సమయాన్ని రాత్రి 11.45 గంటల వరకూ పొడిగిస్తున్నట్లు ఎన్‌వీఎస్ రెడ్డి ప్రకటించారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ సేవలు అందుబాటులో ఉండనున్నట్లు వెల్లడించారు. అయితే ప్రతి సోమవారం నుంచి శుక్రవారం వరకే ఈ సమయ వేళలు అమలులో ఉండనున్నాయి. అంతేకాక ప్రస్తుతం విద్యార్థులకు ఇస్తున్న సూపర్ సేవర్ హాలిడే ఆఫర్ మార్చి 31తో ముగియనుంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు 20 ట్రిప్పుల డబ్బులతో 30 ట్రిప్పులు వెళ్లే ఆఫర్‌ను మరో ఏడాది పొడిగించారు.



# శ్రీశైలం ఘాట్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం

## ఇన్నోవాను ఢీకొన్న ఆర్టీసి బస్సు ● మహారాష్ట్ర ఐపిఎస్ అధికారి మృతి

**నాగర్ కర్నూల్, మార్చి 29:** నల్లమల్లలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. అమ్రబాద్ మండలంలోని పగవరపల్లి-దోమలపెంట మధ్య రోడ్డు ప్రమాదం జరిగింది. ఇన్నోవా కారు, బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మహారాష్ట్రకు చెందిన ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. వారిలో ఒకరు మహారాష్ట్రకు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారిగా గుర్తించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి, డీసీపీ సుధాకర్ పాతరే మరో వ్యక్తితో కలిసి శ్రీశైలం వెళ్తుండగా ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. మరో వ్యక్తి సుధాకర్ పాతరే తోడల్లుడు భగవత్ ఖోడాకేగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. డీసీపీ సుధాకర్ పాతరే మహారాష్ట్ర పోలీసు శాఖలో వివిధ హోదాల్లో పనిచేశారు. ఈయన 2011 బ్యాచ్‌కు చెందిన మహారాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారి అని తెలుస్తోంది. ట్రైనింగ్ కోసమని హైదరాబాద్ వచ్చిన సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్.. శ్రీశైలం వెళ్తుండగా ఘోర ప్రమాదం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లాలో శ్రీశైలం వెళ్లే దారిలో ఘాట్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో డీసీపీతో పాటు మరో మరో వ్యక్తి చనిపోయిన ఘటన తీవ్ర విషాదానికి గురిచేసింది. త్వరలో డీజీపీగా ప్రమోషన్ పొందే ముందు చనిపోవడం కుటుంబ సభ్యులను, డిపార్ట్ మెంట్ ను విషాదంలో ముంచేసింది. మహారాష్ట్ర క్యాడర్ కు చెందిన ఐపీఎస్ ఆఫీసర్ సుధాకర్ పథారే మిడ్ ట్రైనింగ్ కోసం హైదరాబాద్ వచ్చారు. శ్రీశైలం సందర్శించేందుకు బంధువుతో కలిసి ఇన్నోవాలో వెళ్తున్న క్రమంలో సడెన్ యాక్సిడెంట్ జరిగింది. నల్లమల్ల మార్గంలో దోమలపెంట సమీపంలో ఘాట్ రోడ్డు వద్ద జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరూ మరణించారు. ఆర్టీసీ బస్, ఇన్నోవా ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. సుధాకర్ పథారే.. ముంబైలో విధులు నిర్వర్తిస్తున్నారు. వరుసకు సోదరుడైన భగవత్ కొడాకేతో కలిసి శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో శ్రీశైలం దర్శనం కోసం వెళ్తూ ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే కల్వకుర్తి ఆస్పత్రికి తీసుకొచ్చారు. అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు డాక్టర్లు. డీసీపీ తలకు తీవ్ర గాయాలు కావడంతో అంతర్గతంగా రక్తస్రావం అయ్యింది, మరో వ్యక్తికి కాలు విరగడంతో పాటు- బాడీలో పెద్ద గాయాలు కావడంతో ఇద్దరూ చనిపోయినట్లు- డాక్టర్లు చెప్పారు. పోస్ట్ మార్టం జరుగుతుందని, ఈ ఘటనకు సంబంధించి దర్యాప్తు చేస్తున్నట్లు- నాగర్ కర్నూల్ ఎస్పీ వైభవ్ గైక్వాడ్ తెలిపారు. ఇద్దరూ సీట్ బెల్ట్ పెట్టుకోలేదని చెప్పారు. డీసీపీ మరణవార్త తమను తీవ్రంగా కలచివేసిందని ముంబై పోలీసులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుధాకర్ పథారే సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ అని.. ముంబై పోర్ట్ జోన్, నవీ ముంబై ప్రాంతాలలో ఆయన చేసిన సేవలు అనిర్వచనీయమని అన్నారు. డిపార్ట్‌మెట్ తరఫున, సహ ఉద్యోగులుగా, స్నేహితులుగా ఆయన కుటుంబ సభ్యలకు సానుభూతి ప్రకటిస్తున్నట్లు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# భూకంపంతో అనూహ్య ఘటన

## వీధిలోని పార్క్ వద్ద గర్భిణికి డెలివరీ

**న్యూఢిల్లీ, మార్చి 29 :** మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. ఈ ప్రకృతి విపత్తులో వెయ్యి మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో గాయపడ్డారు. అయితే, ప్రకంపనల సమయంలో చోట చేసుకున్న కొన్ని అనూహ్య ఘటనలు ఆలస్యంగా వెలుగులోకి వస్తున్నాయి. పురిటినొప్పులతో బాధపడుతున్న ఓ మహిళకు వైద్యులు వీధుల్లోనే డెలివరీ చేసిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది.ఈ ఘటన థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ లో చోటు చేసుకుంది. భూ ప్రకంపనల నేపథ్యంలో బీఎన్‌హెచ్, కింగ్ చులాలాంగ్‌కార్న్ మెమోరియల్ ఆస్పత్రుల్లోని రోగులను వైద్యులు దగ్గర్లోని పార్కుకి తరలించారు. రోగులకు అక్కడే వైద్య సదుపాయాలు అందిస్తున్నారు. ఈక్రమంలో ఓ మహిళకు పురిటి నొప్పులు వచ్చాయి. దాంతో ఆమెను స్ట్రెచర్‌పై ఉంచి పార్క్ వద్ద డెలివరీ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# సోషల్‌మీడియా అకౌంట్లపై దృష్టిపెట్టండి

- బీఆర్ఎస్ నాయకులపై కక్షతోనే అక్రమ కేసులు
- ఫొటోలు మార్ఫింగ్ చేస్తున్నా కొందరిపై ఎందుకు చర్యల్లేవ్
- ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్, మార్చి 29:** బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడంలో ఉన్న శ్రద్ధ మరే విషయంలో ఎందుకు ఉండటం లేదని, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సైబర్ పెట్రోలింగ్ చేస్తున్నదా అని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ సోషల్‌మీడియా అకౌంట్ల మీద ఒక్క కేసు కూడా ఎందుకు పెట్టడం లేదని నిలదీశారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరోకి కేవలం బీఆర్ఎస్ సోషల్‌మీడియా అకౌంట్లే కనిపిస్తున్నాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మార్ఫింగ్ ఫొటోలను పోస్టు చేస్తున్నారని, కాంగ్రెస్ సోషల్‌మీడియా అకౌంట్ల నుంచి దారుణంగా ట్రోల్ చేస్తున్నారని తెలిపారు. రేవంత్ సైన్యం పేరిట కేటీఆర్‌పై దారుణమైన పోస్టులు పెడితే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎన్ని దారుణమైన పోస్టులు పెడుతున్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అడిగారు. గౌతమ్, దిలీప్ కొణతం, మన్నె క్రిశాంక్ సోషల్‌మీడియా పోస్టుల్లో ఎలాంటి అసభ్యత ఉండదని.. అయినా వారిపై కేసులు ఎలా నమోదు చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నిలదీశారు. దిలీప్ కొణతం, జర్నలిస్టు రేవతిపై వ్యవస్థీకృత నేరాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నారని, వారంతా ఏం తప్పు చేశారని ప్రశ్నించారు. సోషల్‌మీడియాలో ప్రజల బాధను పోస్టు చేస్తే.. అది ఆర్గనైజ్‌డ్ క్రైమ్ ఎలా అవుతుందని నిలదీశారు. ఇవాళ తెలంగాణలో ఆర్గనైజ్‌డ్ క్రైమ్ చేస్తున్నది కాంగ్రెస్, బీజేపీలు అని, వాటి మీద కేసులు పెట్టాలని సూచించారు. వాటిపై బీఆర్ఎస్ నేతలు ఎన్ని ఫిర్యాదులు చేసినా పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 30 మార్చి 2025







# విశ్వావసు ఉగాదికి స్వాగతం !

యుగం ఆరంభం కనుక ఉగాది అన్న అనర్థంలో కొత్త సంవత్సరానికి ఉగాది అని పిలుచుకోవడం పరిపాటి అయ్యింది. మన తిథి, వార, నక్షత్రాలు, గణాలు అన్నీ కూడా ఉగాదితోనే మొదలవుతాయి. అందుకే తెలుగువారికి ఉగాది చాలా ప్రత్యేకమైన పండగ అని చెప్పవచ్చు. చైత్రశుక్ల పాడ్యమినాడు విశాలవిశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించాడు కనుక సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపుకుంటామని అంటారు. ఈ విశ్వావసునామ సవంత్సరం.మొత్తంగా 60 వసంతాలు ఉంటాయి. ప్రభవతో మొదలై 60 ఏళ్ల తర్వాత మళ్లీ ప్రభవ వస్తుంది. ప్రస్తుతం మనం విశ్వావసులోకి ప్రవేశిస్తున్నాం. ఉగాది అంటే యుగారంభం అని పురాణ ప్రవచనం. మనకు కొత్త వత్సరం ఉగాదితోనే ప్రారంభం అవుతుంది. బ్రహ్మదేవుడు ఇదే రోజున విశ్వాన్ని సృష్టించాడని పురాణోక్తి. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడు.. అంటే ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణ ఐతిహ్యం. వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యావ తారియైన విష్ణువు వేదాలను బ్రహ్మకు అప్పగించిన శుభతరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందన్న పురాణ ప్రచారం కూడా ఉంది. ఏది ఏమైనా జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగిలించి మానవాళిలో నూతనాశయాలను అంకురింప చేసే శుభదినం ఉగాదిని చూడాలి. శిశిర ఋతువు ఆకురాలు కాలం. శిశిరం తరువాత వసంతం వస్తుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయమానంగా వుంటుంది. కోయిలలు కుహూకుహూ అని పాడుతాయి.ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదల వుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ఉగాది అని చెప్పాలి. ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించుట పరిపాటి. అయితే ద్వాదశ రాసులు ఎలా ఉన్నా ఉగాది నుంచి అంతా మంచే జరుగాలని కోరుకుంటూ ముందుకు సాగడం ఆనవాయితీగా వస్తోంది. చైత్ర శుక్ల పాడ్యమి రోజున బ్రహ్మదేవుడు తన సృష్టి ముగించాడనీ, అదే యుగారంభమనీ చెబుతారు. అయితే, ఆ రోజునే సృష్టి ప్రారంభమయిందనీ అందుకే ఆ రోజు యుగాదిగా పరిగణన పొందిందనీ అంటారు. ఉగస్య ఆది అనేదే ఉగాది. ఉగ అనగా నక్షత్ర గమనం.జన్మ ఆయుష్షు అని అర్థాలు. వీటికి 'ఆది' అనగా మొదలు ఉగాది. అనగా ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది. ఇంకొకవిధంగా చెప్పాలంటే, 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్ధం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయన ద్వయ సంయుతం యుగం సంవత్సరం కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయింది. అదే సంవత్సరాది. ఉగాది వసంతాలకు గల అవినాభావ సంబంధం, సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయంకాలాది త్రికాలములకు ఉషాదేవత యే మాతృస్వరూపం. ఆ రోజున ప్రాతః కాలమున లేచి ఇళ్లు, వాకిళ్లు, శుభ్ర పరచుకుంటారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంక రిస్తారు. తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు. ఉగాది పచ్చడి ఈ పండుగకు ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది.. విశ్వావసు నామ సంవత్సరం ఆదివారం నాడు వస్తోంది. కాబట్టి రాజు సూర్యుడుగా పరిగణించాలి. సూర్యుడు మేషరాశిలోకి సంక్రమించే వారాన్ని బట్టి మంత్రిని, సింహరాశిలోకి ప్రవేశించే వారం ఆధారంగా సేనాధిపతిని, కర్కాటక సంక్రమణం చేసే వారాన్ని బట్టి సస్యాధిపతిని, ధనూరాశిలోకి వచ్చే వారం ఆధారంగా ధాన్యాధిపతిని, మిథున సంక్రమణ జరిగే వారాధిపతిని అర్ఘాధిపతిగా, తులలో ప్రవేశించే రోజును బట్టి రసాధిపతిని, మకరరాశిలో ప్రవేశించే వారం ఆధారంగా నీరసాధిపతిని.. ఇలా నవ నాయకులను నిర్ణయిస్తారు. సూర్యుడు.. ఆరుద్ర నక్షత్రంలోకి ప్రవేశించే వారం అధిపతి ఆధారంగా మేఘాధిపతిని నిర్ణయిస్తారు. నవనాయకులను బట్టి.. సంవత్సర ఫలితాలను పంచాగకర్తలు అంచనా వేస్తారు. సంవత్సరాది ఏ వారం వస్తుందో.. ఆ వారానికి అధిపతిని రాజుగా నిర్ణయిస్తారు. రాజు, మంత్రి, సేనాధిపతి పరిపాలనను నిర్ణయిస్తారు. సస్యాధిపతిని బట్టి వర్షపాతం, ధాన్యాధిపతిని బట్టి ధాన్యవృద్ధి, అర్ఘాధిపతిని ఆధారంగా నవ్వులు, మినుములు మొదలైన వాటి దిగుబడి, మేఘాధిపతి ఆధారంగా వర్షాలు, పంటలు ధరలు, రసాధిపతిని బట్టి పులుపు, చేదు మొదలైన పదార్థాల ధరల హెచ్చుతగ్గులు నిర్ణయిస్తారు. ఉగాది అంటేనే రానున్నకాలానికి విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. కాలచక్ర పరిభ్రమణం ఆధారంగా నవనాయకుల నిర్ణయం జరుగుతుంది. ఆ విశేషాలను జ్యోతిషశాస్త్రం తెలియ జేస్తుంది. ప్రతి సంవత్సరానికీ రాజు, మంత్రి, సేనాధిపతి, సస్యాధిపతి, ధాన్యాధిపతి, అర్ఘ్యాధిపతి, మేఘాధిపతి, రసాధిపతి, నీరసాధిపతి అని తొమ్మిదిమంది నాయకులు ఉంటారు. వీరినే నవనాయకులు అంటారు. ఇక ఇళ్లలో కూడా పంచాంగానికి పూజలు చేయడం కూడా ఆనవాయితీగానే వస్తోంది. చంద్రుడి నక్షత్ర యోగాన్ని అనుసరించి చాంద్రమానం, సూర్య సంక్రమణాల ప్రకారం సౌరమానం, గురూదయాన్ని ఆధారంగా చేసుకొని బార్హస్పత్య మానం లెక్కిస్తారు. ఎవరి పరంపరాగతమైన, ప్రాంతాను సౌర మానాలు వారికి ప్రమాణాలు. ఇందులో వైరుధ్యాలేమీ లేవు. గణనలో విభిన్నత్వం ఉన్నా ఫలాల్లో, పంచాంగాల పద్ధతుల్లో పెద్దగా భేదమేదీ ఉండదు. ఈ పండగ రోజంతా కొత్త వాతావరణం స్ఫురిస్తూ ఉంటుంది. నూతనశోభ సర్వత్రా వెల్లి విరుస్తుంది. ప్రకృతిలోని చెట్టు, పుట్ట అంతా ఆనంద మయంగా, ఆహ్లాదకరంగా కనిపిస్తుంది. అలాంటి శుభవేళ మానవాళి అంతా ప్రకృతి పులకింతకు అనుగుణంగా మధురానుభూతులను పరస్పరం పంచుకోవాలన్న ఓ మహత్తర సమసమాజ స్థాపన లక్ష్యం ఉగాది పండగ వెనుక దాగి ఉంది. శాలివాహన చక్రవర్తి చైత్రశుక్లపాడ్యమి నాడే పట్టాభి షిక్తుడై తన శౌర్యపరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా భాసిల్లిన కారణాన ఆ యోధాగ్రని స్మృత్యర్థం ఉగాది ఆచరింపబడుతుందని చారిత్రక వృత్తాంతం.

# ముమ్మరంగా ఎస్ఎల్‌బీసీలో గాలింపు చర్యలు



**నాగర్‌కర్నూల్, మార్చి 29:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు రెస్క్యూ బృందాలు నిర్విరామంగా కృషిచేస్తున్నాయి. ప్రమాదం జరిగి 36 రోజులు గడుస్తున్నా.. ఇప్పటికీ ఇద్దరు ఇంజనీర్ల మృతదేహాలు మాత్రమే లభించాయి. మిగిలిన ఆరుగురి కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. రోజు మాదిరిగానే శనివారం ఉదయం సైతం ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ, కేరళ పోలీస్ క్యాడవార్ డాగ్స్ వంటి రిస్క్యూ టీంలు సహాయ చర్యలు చేపట్టేందుకు సొరంగంలోకి వెళ్లాయి. ఇంత శ్రమిస్తున్న శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదన్న ఆవేదనతో అధికారులు, రెస్క్యూ బృందాలు, కార్మికులు ఉన్నారు. సొరంగంలోకి ఉబికి వస్తున్న నీటి ఊటను నిలువరిస్తే తప్ప సహాయక చర్యలు ముందుకు సాగవనేది రెస్క్యూ బృందాలు చర్చించుకుంటున్నట్టు తెలుస్తుంది. ప్రత్యేక అధికారి శివశంకర్ ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ సలహాలు సూచనలు చేస్తూ అత్యాధునిక పరికరాలతో సహాయక చర్యలు చేపడుతున్నప్పటికీ టన్నెల్లో చిక్కుకున్న కార్మికులను బయటకు తేలేకపోతున్నారు. జీఎస్ఐ అధికారుల సూచనలకు అనుగుణంగా ప్రమాద ప్రదేశం నుంచి 30 మీటర్ల వరకు బారికేడింగ్ చేశారు. టెలిటెల్, బాక్స్ క్రీప్ స్ట్రక్చర్ లాంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నా మృతదేహాలు బయటకు తీయలేకపోతున్నామనే నిరాశ రెస్క్యూ బృందాలో నెలకొంటుంది. ప్రమాద ప్రదేశం సమీపంలో మట్టి కింద ఉన్న లోకో ట్రైన్ క్యాబిన్లను తొలగించి లోకో ఇంజిన్‌ను బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నారు. శనివారం ఆ పనులు పూర్తయే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# టాప్ మెహందీ ఆర్టిస్ట్ పింకీ ఆత్మహత్య

**హైదరాబాద్, మార్చి 28:** టాప్ మెహందీ ఆర్టిస్ట్ పింకీ చున్నీతో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. స్థానికులు ఇచ్చిన సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసుల హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. సంవత్సరం క్రితం అమిష్ లోయాతో పింకి కోర్టు మ్యారేజ్ చేసుకున్నారు. అయితే కుటుంబ కలహాల కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు తెలియవచ్చింది. మరో ఘటన.. న్యూస్ లైన్ నిర్వాహకుడు యూట్యూబర్ శంకర్‌పై అంబర్‌పేట పోలీస స్టేషన్‌లో ఆత్యాచారం కేసు కేసు నమోదు అయింది. శంకర్ తనను ప్రేమ పెళ్లి పేరుతో మోసం చేశాడని, మాయ మాటలు చెప్పి అత్యాచారం చేశాడని ఓ మహిళ పిర్యాదు చేశారు. పెళ్లి చేసుకోమని అడిగినందుకు తనను బెదిరిస్తున్నాడంటూ ఆమె పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసింది. దీంతో శంకర్‌పె బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు శంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కోర్టులో హాజరు పరుస్తారు. కాగా నిజామాబాద్, ముబారక్ నగర్‌కు చెందిన బింగి కమల అనే మహిళ హత్య చేసుకుంది. పద్మ అనే మహిళతో గత 11 సంవత్సరాలుగా పరిచయం ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని పరస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పద్మ పెద్ద కుమారుడు కమలను కారులో తీసుకెళ్లి హత్య చేసినట్టు పోలీసులు భావిస్తున్నారు. కమల మెడలో ఉన్న బంగారం దొంగిలించడానికి హత్య చేసినట్టు ఆమె కుటుంబ సభ్యులు ఆరోపించారు. దాస్ నగర్ చెరువు దగ్గరలో ఉన్న చెట్ల పొదల్లో డెడ్ బాడీ దొరికింది. మృతురాలికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. పోసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతులు వద్దు

## ప్రధాని మోడీకి రాహుల్ లేఖ

**న్యూఢిల్లీ, మార్చి 29 :** ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతిపై లోక సభా ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ లీడర్ రాహుల్‌గాంధీ ప్రధాని మోదీకి లేఖ రాశారు. కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవుల తీరం వెంబడి ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతి ఇవ్వాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు- లేఖలో పేర్కొన్నారు. కేంద్రం నిర్ణయంతో లక్షలాది మంది మత్స్యకారుల జీవనోపాధి, జీవన విధానంపై ప్రభావం చూపుతుందని రాహుల్ అన్నారు. పర్యావరణ ప్రభావాన్ని అంచనా వేయకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌కు టెండర్లు వేసిన తీరుపై తీర ప్రాంతాల్లోని మత్స్యకారులు తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం మత్స్యకారుల ఉపాధిని దెబ్బకొట్టడమే అన్నారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందున్నారు. పగడపు దిబ్బలకు తీవ్రనష్టం, చేపల నిల్వ కూడా తగ్గుదల వంటి ప్రతికూల ప్రభావాలు ఎదుర్కొవాల్సిఉంటు-ందని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు రాహుల్. ఈ క్రమంలో 13 ఆఫ్ షోర్ బ్లాకులకు లైసెన్స్ మంజూరుకు గనుల శాఖ టెండర్లు పిలవడం ఏకపక్ష చర్య అని రాహుల్ అన్నారు. దీనిపై మత్స్యకారులనుంచి ఆందోళనలు, నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. 13 బ్లాక్‌లలో కొల్లాం తీరంలో మైనింగ్ నిర్మాణ ఇసుక కోసం మూడు బ్లాక్‌లు చేపల పెంపకం, ఆవాసాలు ఉన్నాయి. గ్రేట్ నికోబార్ దీవుల తీరంలో పాలీమెటాలిక్ నోడ్యూల్స్ కోసం మూడు బ్లాక్‌లు సముద్ర జీవవైవిధ్య హాట్‌స్పాట్ లుగా ఉన్నాయి. ఆ ప్రాంత ప్రజలతో ఎలాంటి సంప్రదింపులు లేకుండానే తీరప్రాంత సమాజంపై దీర్ఘకాలిక సామాజిక ,ఆర్థిక ప్రభావాన్ని అంచనా వేయకుండానే -టె-ండర్లు పిలిచారు. దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు లోక్ సభా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.

# బీసీ రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ రివర్స్‌గేర్



**హైదరాబాద్, మార్చి 29:** బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లుపై తెలంగాణ బీజేపీ రివర్స్ గేర్ వేసింది. అయితే ఈ బిల్లు ఇప్పటికే శాసన సభలోను, శాసన మండలిలో ఆమోదం పొందింది. ఇప్పటి దాకా విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు అమల్లో ఉన్న 29 శాతం రిజర్వేషన్లను 42 శాతానికి రిజర్వేషన్ల పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన నిర్వహించింది. ఈ గణనలో 56.36 శాతం బీసీలు రాష్ట్రంలో ఉన్నట్లు తేలింది. ఈ మేరకు బీసీలకు 42శాంత రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టినపుడు బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించదని కొన్ని పార్టీలు ప్రచారం చేస్తున్నాయని.. అది తప్పుడు ప్రచారమని అసెంబ్లీలో బీసీ రిజర్వషన్ల బిల్లుపై చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు తెలిపిన తెలంగాణ బీజేపీ నేతలు ఇప్పుడు మాట మారుస్తున్నారు. రాష్ట్ర బీజేపీ వైఖరి మార్చుకోవడం వెనక అమిత్ షా ఎఫెక్ట్ ఉందని ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులతో ఢిల్లీ వెళ్లిన రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిశారు. ఆ సమావేశంలో బీజేపీ కేంద్ర పార్టీ విధానానికి వ్యతిరేకంగా బీసీ బిల్లుకు ఎలా మద్దతు ప్రకటించారని అమిత్ షా ప్రశ్నించారని సమాచారం..తెలంగాణ బీజేపీ నేతలపై షా ఎఫెక్ట్ పడటంతో ముస్లింలను బీసీల్లో కలిపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లు రూపొందించడం తప్పని తెలంగాణ బీజేపీ నేతలు అభ్యంతరం తెలుపుతున్నారు. మొత్తానికి బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో సంపూర్ణ మద్దతు తెలిపిన తెలంగాణ బీజేపీ అమిత్ షా ఎఫెక్ట్‌తో ఇప్పుడు ఇరకాటంలో పడినట్లు కనిపిస్తోంది.

# ఆదిత్యహృదయ పఠనం ఆరోగ్యకరం

## పంచాంగ శ్రవణంతో కాలగతుల వెల్లడి



యాదగిరిగుట్ట, మార్చి 29: ఏ మతంలో లేనన్ని పండగలు ఆచారాలు హిందూ సంప్రదాయంలో ఉన్నాయి. ఉగాది అనగానే ముందుగా స్ఫురణకు వచ్చేది పంచాంగ శ్రవణం. పండగ రోజు సాయంత్రం దేవాలయాల్లో జరిగే పురాణ శ్రవణం వినడం వల్ల కూడా సామాజిక సమభావన స్ఫూర్తి కలుగుతుంది. ఇక తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలు- అనే అయిదు అంగాలను జ్యోతిషశాస్త్ర రీత్యా గణించిన గ్రంథమే 'పంచాంగం'. సంవత్సర ఆరంభంలో గ్రహ, నక్షత్ర, వారాదులు అనుసరించి కాలగమనాన్ని తెలుసుకోవడమే పంచాంగ శ్రవణం. నిత్యం అనుష్ఠానం చేసుకొనేటప్పుడూ దేశ, కాల సంకీర్తన అనే సంప్రదాయం ఉంది. ఆ సమయంలో మనం ఉన్న ప్రాంతం; అక్కడి నది, పర్వతాల ప్రస్తావన; దేశ సంకీర్తన; ఆనాటి తిథి, వార, నక్షత్రాది స్మరణ కాల సంకీర్తన ఉంటుంది. అనునిత్యం ఈ సంప్రదాయాన్ని పాటించడం వల్ల, ఆ రోజుకు సంబంధించిన కాలభాగాలు జ్ఞప్తిలో ఉంటాయి. ఉగాదినాడు నూతన సంవత్సర ఆరంభాన్ని కాలస్వరూపుడైన భగవంతుడి ఆరాధనతో పవిత్రంగా ఆచరించడం భారతీయుల సంప్రదాయం. వివిధ వ్యాధులు దాడి చేస్తున్న క్రమంలో ఉగాది రోజు ఆదిత్యహృదయ పఠనం మంచిదని ఆర్యోక్తి. ఈ యేడు విశ్వాసవసు ఆదివారం రావడం,రాజు సూర్యుడు కావడం వల్ల సూర్యారాధన మంచిదని పండితులు చెబుతున్నారు. ఇది మనిషిలో శక్తికి కారణమవుతుందన్నారు. సూర్యోదయంతో మన ఉగాది ప్రారంభం రోజు ఆదిత్యహృదయ పఠనం మంచిదని పెద్దల ఉవాచ. ఉత్సాహం, ఆశాభావం, దేశహిత కాంక్షతో నూతన వత్సర విశ్వావసును స్వాగతిద్దాం. సమస్త ప్రాణికోటికి జీవన శక్తిని, ఆరోగ్య భాగ్యాన్ని ప్రసాదించే ప్రత్యక్ష దైవం సూర్యనారాయణుడు. ఆయనకు రవి, భాస్కరుడు, దినమణి, దివాకరుడు, ఆదిత్యుడు ఇలా అనేక పేర్లు ఉన్నాయి. అవన్నీ సూర్యుడి ప్రాభవాన్ని తెలియజేస్తాయి. సూర్య మహిమను 31 శ్లోకాల్లో 'ఆదిత్య హృదయం' పేరిట వాల్మీకి మనకు అందజేశారు. ఇది రామాయణం 'యుద్ధకాండ'లో ఉంది. రామరావణ యుద్ధాన్ని ఆకాశం నుంచి దేవతలు, మహర్షులు, గంధర్వులు ఉత్కంఠగా చూస్తుంటారు. వారిలో అగస్త్య మహర్షి ఉంటాడు. తపోశక్తితో పరమేశ్వరుడి అనుగ్రహం పొందిన రావణుణ్ని సంహరించడం ఎలా అని ఆలోచిస్తూ రాముడి వద్దకు వెళతాడు. వెళ్ళి ఆదిత్య హృదయాన్ని ఉపదేశించడంతో, దాన్ని రాముడు పఠించి యుద్ధంలో విజయం సాధిస్తాడు. శాస్త్ర విధిని అనుసరించి ముందురోజే శుభ్రం చేసుకున్న గృహాన్ని మామిడి తోరణాలు, రంగవల్లులు, పసుపు గుమ్మాలతో అలంకరించడం సంప్రదాయం. బ్రాహ్మీ ముహూర్తంలో అభ్యంగన స్నానం చేసి గణపతిని, ఇష్టదేవతను పూజించాలి. వాణీ హిరణ్యగర్భు థ(సరస్వతి, బ్రహ్మ)లు, లక్ష్మీ నారాయణులు, ఉమా మహేశ్వరులతో పాటు దిక్పాల కులను, నవగ్రహాలను యథాశక్తి అర్చించాలి. సంవత్సరం, పగలు, రాత్రి, పక్షం, మాసం, అయనం, యుగం, కల్పం... వీటన్నింటికీ పేర్లు, లక్షణాలు ఉన్నాయి. వీటి పరిజ్ఞానమే సంస్కృతి సంబంధ వారసత్వంగా భారతీయులందరి కర్తవ్యం. ఈ కర్తవ్య పాలనలో ఉగాది ఒక మధుర ఘట్టం. పంచాంగ శ్రవణ అనంతరం ఉగాది పచ్చడిని నివేదించి, ప్రసాదంగా స్వీకరించడం విధి. వేప పూత, మామిడి, బెల్లం దీని ప్రధాన ద్రవ్యాలు అని శాస్త్రం చెబుతోంది. కాలం ఎటువంటివాటిని సూచిం చినా సంకల్ప బలం, సత్కర్మ ఆచరణ, సద్భావనతో సవరించుకోగలం అనే చక్కటి విషయాన్ని పలు ధార్మిక, జ్యోతిష గ్రంథాలు చెబుతున్నాయి.


ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 30
మార్చి 2025





# పూరన్ కు స్వేచ్ఛ ఇవ్వాలనుకున్నాం

## లక్నో కెప్టెన్ పంత్ ఆసక్తికర వ్యాఖ్యలు



ఐపీఎల్ 2025 సీజన్ లో లక్నో సూపర్ జెయింట్స్ బోణీ కొట్టింది. తొలి మ్యాచులో ఢిల్లీ క్యాపిటల్స్‌పై గెలుపునకు దగ్గరకు వెళ్లి స్వీయ తప్పిదాలతో ఓడిపోయిన లక్నో.. తమ రెండో పోరులో మాత్రం అద్భుతమైన ఆటతీరు కనబరిచి సత్తా చాటింది. ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. శార్దూల్ ఠాకూర్ బంతితో, పూరన్ బ్యాటుతో విజృంభించడంతో.. బలమైన సన్‌రైజర్స్‌కు అంతే బలంగా షాక్ తగిలింది. ఫలితంగా ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మాచులో 5 వికెట్ల తేడాతో లక్నో గెలిచింది.లక్నో జట్టులో మహ్మద్ షమి (1/37), ఇన్నింగ్స్ రెండో ఓవర్లో ఓపెనర్ మార్‌క్రమ్ (1) ఔటవడం తప్పితే.. మిగతావాళ్లు అద్భుతం చేశారు. సన్‌రైజర్స్ 200లోపే ఆలౌటైన పిచ్‌పై లక్నో చెలరేగిపోయింది. పూరన్ పూనకం వచ్చినట్టు ఊగిపోతూ బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. కేవలం 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాదాడు. మిచె మార్ష్ కూడా చెలరేగి ఆడాడు. దీంతో 7.3 ఓవర్లలోనే ఆ జట్టు 100 పరుగుల మార్క్‌ను టచ్ చేసింది. అయితే పూరన్ పరుగుల తుఫాన్‌ను కమిన్స్ (2/29) అడ్డుకున్నాడు. అతడి బౌలింగ్ లో పూరన్ ఎల్బీగా వెనుదిరిగాడు. దీంతో మార్ష్‌తో కలిసి రెండో వికెట్‌కు 116 పరుగుల భాగస్వామ్యం నమోదైంది. కమిన్స్ తర్వాతి ఓవర్లోనే మార్ష్ ఔటయ్యాడు. అయినా అప్పటికే లక్నో లక్ష్యానికి చేరువై విజయాన్ని అందుకుంది. అనంతరం పంత్ (15) త్వరగానే ఔటయ్యాడు. సమద్ (8 బంతుల్లో 22 నాటౌట్‌బీ 2ఐ4, 2ఐ6), మిల్లర్ (13 నాటౌట్) మ్యాచును ముగించారు.మ్యాచ్ అనంతరం విజయానికి గల కారణాన్ని లక్నో కెప్టెన్ పంత్ ఆనందం వ్యక్తం చేశాడు. గెలిచినప్పుడు అతిగా స్పందించి, ఓడినప్పుడు నిరాశ చెందనని చెప్పాడు. "అమ్మయ్య, ఇప్పుడు పెద్ద ప్రశాంతంగా ఉంది. అయితే ఒక జట్టుగా మేము ఎప్పుడూ ఎలా రాణించాలనే దానిపై దృష్టి పెడటాం. గెలిచినప్పుడు అతిగా ఆనందించకూడదు, ఓడిపోయినప్పుడు తీవ్రంగా నిరాశ చెందకూడదు. జట్టుగా మేము నియంత్రించలేని విషయాలపై ఆలోచించడం కన్నా, మా నియంత్రణలో ఉన్న విషయాలపైనే దృష్టి పెట్టాలి అని నా మెంటార్ చెప్పారు. అదే నేను చేశాను. ప్రిన్స్ వేసిన బంతి చాలా బాగా ఉంది. అద్భుతంగా బౌలిగ్ చేశాడు. అలాగే ఠాకూర్ కూడా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. పూరన్ కు మేము స్వేచ్ఛ ఇవ్వాలనుకున్నాం. ఒక బ్యాటర్ మంచి ఫామ్‌లో ఉన్నప్పుడు అతడికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి. అతడు మా కోసం అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. మొత్తం జట్టు క్రమంగా సమిష్టిగా రాణిస్తూ, మెరుగవుతోంది. ఇప్పటివరకు మా ఉత్తమ ప్రదర్శన ఇవ్వలేకపోయినా, గెలిచినందుకు సంతోషంగా ఉంది." అని పంత్ పేర్కొన్నాడు.

# బోణీ కొట్టిన టైటాన్స్..



### గుజరాత్‌దే గెలుపు..

### రాణించిన సాయి సుదర్శన్, ప్రసిద్ధ్ కృష్ణ

**ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ అదిరిపోయే బోణీ కొట్టింది. తమ తొలి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌పై పోరాడిన గుజరాత్ మలి పోరులో మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్‌ను మట్టికరిపించింది. సొంతగడ్డపై సమిష్టి ప్రదర్శన కనబరుస్తూ ఈసీజన్‌లో తొలి విజయాన్ని ఖాతాలో వేసుకుంది. సాయి సుదర్శన్ సాధికారిక అర్ధసెంచరీతో పోరాడే స్కోరు అందుకున్న టైటాన్స్.. నిలకడైన బౌలింగ్‌తో ముంబైని కట్టడి చేసింది. ప్రసిద్ధ్ కృష్ణ, సిరాజ్ విజృంభణతో గుజరాత్ భారీ విజయాన్ని అందుకుంది.**

అహ్మదాబాద్: గుజరాత్ టైటాన్స్ జూలు విదిల్చింది. శనివారం సొంతగడ్డపై ఆఖరి వరకు ఆసక్తికరంగా సాగిన మ్యాచ్‌లో గుజరాత్ 36 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌పై ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 196/8 స్కోరు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్(41 బంతుల్లో 63, 4ఫోర్లు, 2సిక్సలు) అర్ధసెంచరీకి తోడు బట్లర్(39), కెప్టెన్ గిల్(38) రాణించారు. ముఖ్యంగా గత సీజన్ ఫామ్‌ను తిరిగి కొనసాగిస్తూ సుదర్శన్ అహ్మదాబాద్‌లో గత ఆరు ఇన్నింగ్స్‌లో ఐదు అర్ధసెంచరీలు సాధించాడు. హార్దిక్‌పాండ్యా(2/29) రెండు వికెట్లు తీశాడు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన ముంబై 160/6 స్కోరు చేసింది. ప్రసిద్ధ్ కృష్ణ(2/18), సిరాజ్(2/34) ముంబై పతనంలో కీలకమయ్యారు. పిచ్ పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకుంటూ అటు పేసర్లతో పాటు స్పిన్నర్లు రాణించడంతో గుజరాత్ విజయం నల్లేరు నడక అయ్యింది. ప్రసిద్ధ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

**సుదర్శన్ సూపర్:**

మొదట టాస్ గెలిచిన ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా..గుజరాత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. ఓపెనర్లు సుదర్శన్, గిల్..గుజరాత్‌కు మెరుగైన శుభారంభం అందజేశారు. గిల్ బౌండరీల ఖాతా తెరువగా, సుదర్శన్..బౌల్ట్ వేసిన ఇన్నింగ్స్ 3వ ఓవర్‌లో రెండు ఫోర్లతో టచ్‌లోకి వచ్చాడు. బౌలింగ్ మార్పుగా వచ్చిన ముజిబ్ ఐదో ఓవర్‌లో సుదర్శన్ ఓ ఫోర్, సిక్స్‌తో చెలరేగితే..గిల్ ఫోర్ అరుసుకోవడంతో 15 పరుగులు వచ్చి చేరాయి. అదే దూకుడు కొనసాగిస్తూ చాహర్ బౌలింగ్‌లో గిల్ సిక్స్, ఫోర్ కొట్టడంతో పవర్‌ప్లే ముగిసే సరికి ముంబై వికెట్ కోల్పోకుండా 66 పరుగులు చేసింది.

ఈ సీజన్‌లో పవర్‌ప్లేలో ఒక జట్టు వికెట్ కోల్పోకపోవడం ఇది తొలిసారి. పవర్‌ప్లే తర్వాత ఇన్నింగ్స్ మందగించగా, హార్దిక్ 9వ ఓవర్‌లో నమన్ క్యాచ్ ద్వారా గిల్ ఔట్ కావడంతో తొలి వికెట్‌కు 78 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత బట్లర్ వచ్చి రావడంతోనే సిక్స్, ఫోర్‌తో విరుచుకుపడ్డాడు. సుదర్శన్, బట్లర్‌ర వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలతో స్కోరుబోర్డును ముందుకు నడిపించారు. ఇన్నింగ్స్ జోరందుకుంటున్న తరుణంలో బట్లర్‌ను ఔట్ చేయడం ద్వారా గుజరాత్‌కు ముజిబ్ బ్రేక్‌లు వేశాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా..సుదర్శన్ సమయోచితంగా వ్యవహరిస్తూ అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. 50 పరుగుల తేడాతో చివరి ఆరు వికెట్లు కోల్పోయింది. షారుఖ్(9), సుదర్శన్, తెవాటియా(0), రూథర్‌ఫర్డ్(18), రషీద్‌ఖాన్(6), సాయికిషోర్(1) వెంటవెంటనే ఔటయ్యారు.

**ముంబై ఢీలా:**

లక్ష్యఛేదనలో ముంబైకి ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. సిరాజ్ తొలి ఓవర్‌లో ఓపెనర్ రోహిత్‌శర్మ(8) క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. స్వింగ్‌ను సరిగ్గా అర్థం చేసుకోని రోహిత్ తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. రికల్టన్(6)కూడా సిరాజ్‌కు వికెట్ ఇచ్చుకున్నాడు. దీంతో 35 పరుగులకే ముంబై ఓపెనర్లను కోల్పోయింది. ఈ దశలో తిలక్‌వర్మ(39), సూర్యకుమార్(48) ఆదుకునే ప్రయత్నం చేశారు. వీరిద్దరు మూడో వికెట్‌కు 62 పరుగులు జోడించారు. ప్రసిద్ధ్ బౌలింగ్‌లో తిలక్, సూర్య వెనుదిరిగారు. ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన రాబిన్ మింజ్(3) ఘోరంగా నిరాశపరిచాడు ఆఖర్లో కెప్టెన్ పాండ్యా(11), నమన్ ధీర్(18 నాటౌట్), సాంట్నర్(18 నాటౌట్) పోరాడినా లాభం లేకపోయింది. గుజరాత్ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో సాధించాల్సిన రన్‌రేట్ అంతకంతకూ పెరగడంతో ముంబై ఓటమి ఎదుర్కొవాల్సి వచ్చింది.


**సంక్షిప్త స్కోర్లు**

గుజరాత్: 20 ఓవర్లలో 196/8(సుదర్శన్ 63, బట్లర్ 39, హార్దిక్ 2/29, రెహమాన్ 1/28),

ముంబై: 20 ఓవర్లలో 160/6(సూర్యకుమార్ 48, తిలక్ 39, ప్రసిద్ధ్ 2/18, సిరాజ్ 2/34)

# కవ్విస్తే సిక్సర్‌తో సరైన గుణపాఠం

చిరకాల ప్రత్యర్థి చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ స్థాయికి తగ్గట్లుగ్గా ఆడలేకపోయాడు. 30 బంతుల్లో 31 పరుగులు చేసి, ఫ్యాన్ ను కాస్త నిరుత్సాహానికి లోను చేశాడు. నిజానికి ఇన్నింగ్స్ ప్రారంభం నుంచి చేపాక్ పిచ్ పై కోహ్లీ ఇబ్బంది పడ్డాడు. బంతిని సరిగ్గా టైమ్ చేయలేక పోయాడు. అయితే ఇన్నింగ్స్ 11వ ఓవర్లో మాత్రం మేజిక్ జరిగింది. అప్పటివరకు సాదాసీదాగా ఆడుతున్న కోహ్లీ.. ఒక్కసారిగా తన సుప్రీమసీని చూపించాడు. ఈ ఓవర్ ను స్లింగ్ యాక్షన్ బౌలర్ మతీషా పతిరాణ బౌల్ చేశాడు. తొలి బంతిని బౌన్సర్ వేయగా.. అది నేరుగా కోహ్లీ హెల్మెట్ కు తాకింది. దీంతో కంగారు పడిన ఆర్సీబీ ఫిజియో నేరుగా మైదానంలోకి వచ్చి కంకషన్ గురించి కోహ్లీని పరిశీలించాడు. ఆ తర్వాత కోహ్లీ మాత్రం నేరుగా రెండో బంతిని ఎదుర్కోడానికి సిద్ధమయ్యాడు. రెండో బంతిని కూడా పతిరాణ బౌన్సర్ వేయగా, అప్పటికే మంచి పోజిషన్ లోకి వచ్చిన కోహ్లీ.. దాన్ని సిక్సర్ గా మలిచాడు. దీంతో స్టేడియం మొత్తం హోరెత్తిపోయింది. తాజాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరలైంది. అభిమానులు ఈ పోస్టును షేర్లు, లైకులు చేస్తూ తమకు తోచిన కామెంట్లు పెడుతున్నారు. ఇక అప్పటివరకు నత్త నడకగా ఆడిన కోహ్లీ తర్వాతి బంతిని మిడ్ వికెట్ దిశగా చిప్ షాట్ ఆడి బౌండరీ సాధించాడు. దీంతో అతని స్ట్రైక్ రేట్ వందకు చేరుకుంది. అయితే తన జోరును అలాగే కొనసాగించాలని భావించిన కోహ్లీకి సీఎస్కే స్పిన్నర్ నూర్ అహ్మద్ షాకిచ్చాడు. అతని బౌలింగ్ స్లాగ్ స్వీప్ షాట్ ఆడగా, అది నేరుగా వెళ్లి ఫీల్డర్ చేతుల్లో పడింది. దీంతో కోహ్లీ ఇన్నింగ్స్ ముగిసింది. ఏదేమైనా షార్ప్ బౌన్సర్ తో కోహ్లీలోని ఆటగాడిని పత్తిరాణ రెచ్చగొట్టాడని, అందుకు తగిన ఫలితాన్ని అనుభవించాడని కోహ్లీ ఫ్యాన్స్ పండుగ చేసుకుంటున్నారు. ఈ సీజన్ లో అటు బ్యాటింగ్, ఇటు బౌ




లింగ్ లో దుర్భేధ్యంగా కనిపిస్తున్న ఆర్సీబీ.. సీజన్ లో వరుసగా రెండో విజయాన్ని సాధించింది. దీంతో పాయింట్ల పట్టికలో టాప్ ప్లేస్ ను దక్కించుకుంది. అలాగే సీఎస్కే సొంతగడ్డ చేపాక్ స్టేడియంలో 17 ఏళ్ల తర్వాత నెగ్గి, ఆత్మ విశ్వాసాన్ని నింపుకుంది. ఎప్పుడో 2008లో రాహుల్ ద్రవిడ్ నాయకత్వంలో చేపాక్ లో గెలిచిన ఆర్సీబీ.. గత 16 ఏళ్లుగా ఈ ఫీట్ నమోదు చేయలేక పోయింది. అయితే ఈసారి కొత్త కెప్టెన్ రజత్ పతిదార్ సారథ్యంలో మాత్రం తన సొంతగడ్డపై సీఎస్కేను మట్టి కరిపించింది.

# రవీంద్ర జడేజా అరుదైన రికార్డ్


రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ భారీ తేడాతో ఓటమిపాలైంది. దాదాపు 16 ఏళ్ల తరువాత చెన్నై వేదిక మీద సీఎస్కే మీద ఆర్సీబీ జట్టు తొలి విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో సీఎస్కే ఆర్ రౌండర్ రవీంద్ర జడేజా చరిత్ర సృష్టించాడు. చెన్నై చెపాక్‌లో సీఎస్కే ప్లేయర్ అరుదైన ఘనత సాధించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో 3,000 పరుగులు చేయడంతో పాటు 100 వికెట్లు తీసిన తొలి ఆటగాడిగా రవీంద్ర జడేజా నిలిచాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో జరిగిన మ్యాచ్‌లో సీఎస్కే ప్లేయర్ జడేజా 25 పరుగులు చేయడం ద్వారా ఈ మైలురాయిని చేరుకున్నాడు. ప్రపంచంలోని అత్యుత్తమ ఆల్ రౌండర్లో ఒకడు మాత్రమే కాదు. వరల్డ్‌లో బెస్ట్ ఫీల్డర్లలో ఒకడిగా జడేజా సత్తా చాటాడు. ఆర్సీబీతో పదహారేళ్ల తరువాత చెన్నైలో ఓడిన మ్యాచ్ లో జడేజా స్పిన్ మాయాజాలం పనిచేయలేదు. జడేజా 3 ఓవర్లు వేసి వికెట్ లేకుండానే 37 పరుగులు ఇచ్చాడు. ఆల్ రౌండ్ ప్రతిభతో %ఖూా% చరిత్రలో అరుదైన ఆటగాడిగా రవీంద్ర జడేజా నిలిచాడు. శుక్రవారం రాత్రి ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో 19 బంతుల్లో రెండు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 25 పరుగులకు చేరుకోగానే ఐపీఎల్ కెరీర్ లో 3,000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. మరోవైపు లీగ్ చరిత్రలో 100 వికెట్లు తీసిన బౌలర్‌గా ఉన్నాడు. తద్వారా ఐపీఎల్ చరిత్రలో ఈ ఫీట్ సాధించిన ఏకైక ఆటగాడిగా జడేజా సరికొత్త చరిత్ర లిఖించాడు. ఓవరాల్‌గా ఐపీఎల్‌లో 30.76 సగటు, 7.64 ఎకానమీ రేటుతో 160 వికెట్లు పడగొట్టాడు. సీఎస్కేకు ఆడుతూ 133 వికెట్లు సాధించాడు. డ్వేన్ బ్రావో 140 వికెట్ల తరువాత రెండో స్థానంలో నిలిచాడు జడేజా. చెపాక్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ 50 పరుగుల భారీ తేడాతో ఓడిపోయింది. కాగా, చెన్నై



వేదికలో 2008లో సీఎస్కే మీద ఆర్సీబీ గెలిచింది. ఆ తరువాత 17 ఏళ్లలో చెన్నై గడ్డ మీద ఆర్సీబీ నెగ్గడం ఇదే తొలిసారి. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 196/7 పరుగులు చేసింది. కెప్టెన్ రజత్ పాటిదార్ 32 బంతుల్లో 51 పరుగులు చేసి కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. 197 పరుగుల లక్ష్యంతో దిగిన సీఎస్కే బ్యాటర్లు తడబాటుకు లోనయ్యారు. సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 146 పరుగులు మాత్రమే చేసింది. ఓపెనర్ రచిన్ రవీంద్ర 41 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ డకౌట్ అయ్యాడు. ఆర్సీబీ బౌలర్ జోష్ హాజిల్‌వుడ్ 3 వికెట్లు తీయగా, యష్ దయాల్ ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీసి చెన్నైని ఇబ్బంది పెట్టారు. దాంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రత్యర్థి చెన్నై గడ్డపై 17 ఏళ్లకు చారిత్రాత్మక విజయాన్ని అందుకుంది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News








## తెలుగులో చేసింది ఒక్కసినిమానే అయినా
# అమ్ముడు అందాలు మాత్రం అదుర్స్

తాన్య రవిచంద్రన్... తెలుగు సినీప్రియులకు పరిచయం అవసరంలేని హీరోయిన్. ఉదయనిధి నటించిన నెంజుక్కు నీది చిత్రంతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ తర్వాత ఆయన శిబిరాజ్ 'మాయోన్' , రవి మోహన్ 'అకిలన్' చిత్రాలలో నటించింది. ఇటీవలే అర్జున్ దాస్ ప్రధాన పాత్రలో నటించిన రసవాడి చిత్రంతో అడియన్స్ ముందుకు వచ్చింది. ప్రస్తుతం అరుణ్ విజయ్ నటిస్తున్న రెట్ట తల చిత్రీకరణలో బిజీగా ఉంది. తమిళంలో వరుస సినిమాలతో బిజీగా ఉన్న తాన్య.. ఇప్పుడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెటిజన్స్ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. లెహంగాలో మైండ్ బ్లాంక్ చేస్తోంది తాన్య. లెహంగాలో ట్రెడిషనల్ టచ్ ఇస్తూనే గ్లామర్ పోజులతో మతిపోగొట్టేస్తుంది తాన్య. నిషా కళ్లతో తాన్య మరింత గార్జియస్ గా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. మెగాస్టార్ చిరంజీవి నటించిన గాడ్ ఫాదర్ చిత్రంలో కనిపించింది తాన్య రవిచంద్రన్. ఇందులో చిరు, నయనతార చెల్లి పాత్రలో నటించింది. ఈ సినిమా తర్వాత తెలుగులో ఈ అమ్మడుకు అంతగా అవకాశాలు రాలేదు.



# వివాదంలో 'ఎల్ 2 ఎంపురాన్'
## హింది వ్యతిరేక చిత్రంగా పేర్కొన్న ఆర్ఎస్ఎస్

స్టార్ నటుడు మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన 'ఎల్ 2 ఎంపురాన్' చిత్రం వివాదంలో చిక్కుకున్నది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఈ మూవీని హిందూ వ్యతిరేక చిత్రంగా అభివర్ణించింది. కాంగ్రెస్ ఈ చిత్రానికి మద్దతు ప్రకటించగా.. బీజేపీ మాత్రం మిన్నకుండిపోయింది. ఎంపురాన్ చిత్రం ఈ నెల 27న విడుదలైన విషయం తెలిసిందే. ఈ మూవీకి ప్రేక్షకుల నుంచి స్పందన వస్తున్నది. మోహన్ లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ఎల్ 2 ఎంపురాన్‌పై ఆర్ఎస్ఎస్ తీవ్రంగా విమర్శలు గుప్పించింది. ఆర్ఎస్-ఎస్ మౌత్ పీస్ ఆర్గనైజర్‌లో ప్రచురించిన కథనం ప్రకారం.. ఈ చిత్రం 2002 గోద్రా అల్లర్ల నేపథ్యాన్ని ఉపయోగించి హిందూ వ్యతిరేక రాజకీయ ఎజెండాను ముందుకు తీసుకువస్తుందని ఆరోపించింది. ఈ మూవీ స్టోరీ హిందువులను కించపరచడమే కాకుండా.. ప్రత్యేకంగా హిందూ అనుకూల రాజకీయ భావజాలాలను లక్ష్యంగా చేసుకుంటుందని విమర్శించింది. ఈ సినిమా హిందూ వ్యతిరేక, బీజేపీ వ్యతిరేక కథనాన్ని వ్యాప్తి చేయడానికి ఒక మాధ్యమమని.. వాస్తవాలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరించారంటూ మండిపడింది. భారతదేశంతో సహా ఉపఖండంలో జరుగుతున్న మారణహోమం మధ్య హిందువులను విలన్లుగా చిత్రీకరించే హిందూ వ్యతిరేక ప్రచార చిత్రం ఎంపురాన్ అంటూ మండిపడింది. బీజేపీ కేరళ ప్రధాన కార్యదర్శి పీ సుధీర్ మాట్లాడుతూ ఈ మూవీ తన దారిలో వెళ్తుందని.. పార్టీ సైతం తన పని తాను చేసుకుంటుందన్నారు. ఈ సినిమాతోనూ పార్టీ ప్రభావితం కాదని.. సంఘ్‌కు తమ అభిప్రాయాలను వ్యక్త పరిచే హక్కు ఉందని.. అది మంచి చిత్రమా? లేదా? అన్నది నిర్ణయించుకునే హక్కు ప్రేక్షకులకు ఉందని పేర్కొంది. కేరళ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, పాలక్కాడ్ ఎమ్మెల్యే రాహుల్ మమ్‌కుట్టతిల్ మూవీకి మద్దతు ప్రకటించారు. కశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీ వంటి నిరాధారమైన అబద్ధాలు, మతపరమైన ద్వేషాలతో కూడిన చిత్రాలకు భావ ప్రకటనా స్వేచ్ఛను సమర్థించే వ్యక్తులు ఇప్పుడు ఎంపురాన్‌ను వ్యతిరేకిస్తున్నారని మండిపడ్డారు. మూవీని నిర్మించిన నిర్మాత పురస్కారానికి అర్హుడని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి దివంగత కొడియేరి బాలకృష్ణన్ కుమారుడు, నటుడు బినీష్ కొడియేరి పేర్కొన్నారు.




# రిలేషన్‌ను కాపాడుకోవడం ఎంతో కష్టం : విజయ్‌వర్మ

మొన్నటివరకు ప్రేమపక్షుల్లా విహరించిన మిల్కీ బ్యూటీ తమన్నా, నటుడు విజయ్ వర్మ రిలేషన్‌కి పులిస్టాప్ పడిందని కొద్ది రోజులుగా జోరుగా చర్చ నడుస్తుంది. ఇక వారిద్దరు కలిసి ఉండలేరని, ఎవరి దారులు వారు చూసుకున్నారంటూ కూడా ప్రచారం జరిగింది. ఈ సమయంలో విజయ్ వర్మ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రిలేషన్‌షిప్‌ను కాపాడుకోవడం ఎంతో కష్టమైన పని. దాన్ని ఐస్‌క్రీమ్ తిన్నట్లుగా ఆస్వాదించాలి. అప్పుడే సంతోషంగా ఉంటాము. సంతోషాన్ని కాదు బాధ, కోపం, చిరాకు.. ఇలా ప్రతి అంశాన్ని స్వీకరిస్తూ ముందుకుపోతేనే జీవితం బాగుంటుంది. మరోవైపు ఒక బంధాన్ని సంతోషంగా మార్చుకొనే సమయంలో ఎలాంటి పరిస్థితులనైనా స్వీకరించాల్సి ఉంటుందని విజయ్ వర్మ అన్నారు. ఇటీవల తమన్నా- విజయ్ వర్మ బ్రేకప్‌కి సంబంధించి కూడా అనేక ప్రచారాలు నడిచాయి. ఆ సమయంలో ఓ వేదికపై తమన్నా ప్రేమ గురించి మాట్లాడారు. నిస్వార్థమైన ప్రేమను నేను నమ్ముతాను. ప్రేమను ఎప్పుడైతే వ్యాపార లావాదేవీగా చూడటం మొదలుపెడతామో అప్పుడే సమస్యలు ఉత్పన్నమవుతాయి అని ఓపెన్‌గా చెప్పుకొచ్చింది. తాను రిలేషన్‌లో ఉన్నప్పుడు కన్నా లేనప్పుడే చాలా ఆనందంగా ఉన్నాను. భాగస్వామి విషయంలో జాగ్రత్తగా లేకపోతే ఇబ్బందులు తప్పవు అని కూడా తమన్నా హెచ్చరించింది. విజయ్ వర్మ, తమన్నా దాదాపు రెండేళ్లు చెట్టాపట్టాలేసుకుని తిరిగారు. కాని ఇటీవల తమన్నా, వర్మలు జంటగా కనిపించడమే లేదు. ఏ కార్యక్రమానికైనా విడివిడిగానే హాజరవుతుండడంతో అందరిలో అనేక అనుమానాలు కలిగాయి. ఈ మధ్య రవీనా టాండన్ నివాసంలో జరిగిన హోలీ వేడుకల్లోనూ తమన్నా ఒంటరిగానే పాల్గొన్నారు.విజయ్ వర్మ సపరేట్‌గా వచ్చారు. సెలబ్రేషన్స్ కూడా విడివిడిగానే జరుపుకున్నారు. ఇక 2023లో విడుదలైన 'లస్ట్ స్టోరీస్ 2'లో తమన్నా, విజయ్ వర్మ నటించారు. ఈ సిరీస్ చిత్రీకరణ సమయంలోనే వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. అప్పటి నుండి ఇద్దరు చాలా అన్యోన్యంగా ఉంటూ కలిసి తిరిగారు. కాని ఈ మధ్య మాత్రం ఎక్కడా ఇద్దరు కలిసున్న ఫొటోలు కూడా లేవు. దీంతో ఈ జంట నిజంగా విడిపోయారని ప్రచారం మొదలైంది.

# శ్రీలంకలో ఎంజాయ్ చేస్తున్న భాగ్యశ్రీ
## ఫొటోల్ షేర్ చేస్తూ హంగామా

హీరోయిన్ భాగ్య శ్రీ బోర్సే గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ప్రస్తుతం ఈ బ్యూటీ వరస సినిమాలతో ఫుల్ జోష్‌లో ఉంది. రవితేజ మిస్టర్ బచ్చన్ మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ చిన్నది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడు క్రేజ్ అమాంతం పెరిగింది. దీంతో వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా తన సోషల్ మీడియాలో శ్రీలంకలో వెకేషన్ ఎంజాయ్ చేస్తున్న ఫొటోలను షేర్ చేసింది. శ్రీలంకలో వెకేషన్ ఎంజాయ్ చేస్తూ.. బెడ్ పై మామిడిపండ్ల ముక్కలను పెట్టుకొని, వాటిని వయ్యారంగా తింటూ ఫొటోలకు ఫోజులిచ్చింది. ఈ ఫొటోలను ఈ ముద్దుగుమ్మ తన ఇన్ స్టాలో షేర్ చేస్తూ.. శ్రీలంక వైబ్ కు మ్యాచ్ అయ్యేలా కాస్త స్వీట్ నెస్.. ఎవరైనా మామిడిని ప్రేమించే వారున్నారా అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



# టాలీవుడ్‌లో వరుస సినిమాలతో కీర్తిసురేష్ బిజీబిజీ

భోళా శంకర్ వచ్చి రెండేళ్లు కావొస్తుంది.. ఇప్పటి వరకు మరో తెలుగు సినిమా సైన్ చేయలేదు కీర్తి సురేష్. దానికి ముందు దసరాలో నానితో నటించారీమే. ఈ సినిమాలో వెన్నెల పాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆ తర్వాత ఆఫర్స్ కూడా బాగానే వచ్చాయి. కానీ తమిళం, హిందీపైనే ఎక్కువగా ఫోకస్ చేసారు కీర్తి. తాజాగా మళ్లీ ఈమె చూపులు టాలీవుడ్‌పై పడుతున్నాయి. కీర్తి సురేష్ ఓకే అనాలే గానీ తెలుగులో ఈమెకు అవకాశాల కొరత ఎప్పుడూ రాలేదు. కాకపోతే చాలా సెలెక్టివ్‌గా కథలు ఎంచుకుంటారు కీర్తి. పైగా పెళ్లి హడావిడి, బాలీవుడ్ డెబ్యూ ఇవన్నీ ఉండేసరికి తెలియకుండానే తెలుగులో భారీ బ్రేక్ వచ్చేసింది. దీన్ని ఒకేసారి తీర్చేయాలని చూస్తున్నారు ఈ బ్యూటీ. అందుకే రెండు తెలుగు సినిమాలు సైన్ చేసినట్లు తెలుస్తుంది. కీర్తి సురేష్ నటిస్తున్న రివాల్వర్ రీటా, కన్నివేది త్వరలోనే విడుదల కానున్నాయి. వీటితో పాటు మలయాళంలో టొవినో థామస్‌తో ఓ సినిమా చేస్తున్నారు. అలాగే హిందీలో రణ్‌బీర్ కపూర్ సినిమాలోనూ ఆఫర్ వచ్చినట్లు టాక్. ఇవన్నీ ఉండగానే.. తాజాగా తెలుగులో నితిన్, విజయ్ దేవరకొండ సినిమాల్లో కీర్తికి ఆఫర్ వచ్చినట్లు తెలుస్తుంది. నితిన్ హీరోగా వేణు తెరకెక్కించబోయే ఎల్లమ్మ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుంది. అలాగే విజయ్ దేవరకొండ, రవికిరణ్ కోలా రౌడీ జనార్ధనలోనూ ఈ భామే హీరోయిన్. ఈ రెండూ దిల్ రాజే నిర్మించబోతున్నారు. గతంలో ఇదే బ్యానర్‌లో నేను లోకల్ చేసారు కీర్తి. మొత్తానికి కాస్త గ్యాప్ ఇచ్చినా.. ఒకేసారి రెండు క్రేజీ ప్రాజెక్ట్‌లతో రాబోతున్నారు ఈ బ్యూటీ.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986